

Regd. No. M. 1113

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO



శనివారం 22-12-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

చైనా దురాక్రమణ ప్రతిఘటనకు భారతదేశానికి అవసరమైన సహాయం

బహామాలో కెనెడీ మాక్మిలన్ చర్చలు: జాబితా పరిశీలన

భారత ఉపఖండం భద్రతదృష్ట్యా ఢిల్లీ-కరాచీ సయోధ్య అవసరమని ప్రకటన

నాస్సు (బహామాస్), డిసెంబరు 21:

చైనా దండయాత్రను ఎదుర్కొనడానికి, నిరోధించడానికి భారత ప్రభుత్వానికి ఏవిధంగా సహాయం చేయవచ్చో నిన్న ఇక్కడ అమెరికా అధ్యక్షుడు కెనెడీ, బ్రిటిష్ ప్రధానమంత్రి మాక్మిలన్ చర్చించారు. ఈ చర్చలపై ఒక ప్రకటనచేస్తూ ఉభయదేశాల వార్తాప్రతినిధులు "ఈ చర్చలు ఉభయులకే ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకొనడంతో సమాప్తంకాలేదు" అని స్పష్టంచేశారు.

"భారత-చైనా వివాదంపై కెనెడీ మాక్మిలన్ చర్చలు ఇంకా పూర్తికాలేదు. అవి ఇంకా కొనసాగుతాయి. చైనా దండయాత్రను ప్రతిఘటించడానికి భారతదేశానికి సహాయం వివరాలేమిటో వీరిద్దరు కావలసినంత చర్చల్లో నిర్ణయిస్తారు" అనికూడా ఉభయదేశాల వార్తాప్రతినిధులు ప్రకటించారు.

భారత్ పాకిస్తాన్‌ల మధ్య సయోధ్య

భారతదేశం పాకిస్తాన్‌లు అఖిలభారత వర్షానికి ఏర్పడ్డ ఈ ప్రమాదం దృష్ట్యా తమ మధ్యవున్న అభిప్రాయభేదాలను సర్దుబాటు చేసుకోగలవన్న దృఢ విశ్వాసాన్ని ఈ ఉభయ దేశాల వాయకులు ఈ సందర్భంలో ప్రకటించినట్లు అమెరికా అధ్యక్షభవన ప్రతినిధి శ్రీ శాలింగర్ రాయిటర్ విలేఖరితో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

ఈ సందర్భంలో జరిగిన సమాలోచనలలో అమెరికా విదేశాంగశాఖ సహాయ కార్యదర్శి శ్రీ హారిమన్, అమెరికా విదేశాంగశాఖ దూరప్రాచ్య అగ్నేయ ఆసియా విభాగ సహాయ కార్యదర్శి శ్రీ ఫిలిప్ టాల్‌బాట్, భారతదేశంలో అమెరికా రాయబారి ప్రొఫెసర్ గాల్‌బిత్, బ్రిటిష్ కామన్‌వెల్త్ శాఖ మంత్రి శ్రీ శాండీస్‌లుగూడా పాల్గొన్నారు.

సమిష్టి ప్రకటన పాఠం

ఈ సమావేశం అనంతరం ఉభయదేశాల ప్రతినిధులు ఈ క్రింది సమిష్టి ప్రకటనను జారీచేశారు: "చైనా దురాక్రమణ తొలగిపెట్టుకోడానికి భారత ప్రభుత్వానికి అమెరికా బ్రిటన్ ప్రభుత్వాలు ఏవిధంగా సహాయపడగలవో ముఖ్యంగా చర్చించబడింది. అంతే గాక భారతపర్వతాలు యొక్క రక్షణ సమస్యలను గురించి గూడా సమీక్షించబడినాయి. అఖిలభారత వర్షానికివచ్చిన ప్రమాదం దృష్ట్యా భారత పాకిస్తాన్ తమ ఉభయుల యోగక్షేమాలను దృష్టిలో పెట్టుకొని, తమ విభేదాలను పరిష్కరించుకోగలరని అమెరికా అధ్యక్షుడు, బ్రిటిష్ ప్రధాని భావిస్తున్నారు. అందుకుగాను ప్రధాని శ్రీ నెహ్రూ, అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్‌లు ఈ విభేదాలను పరిష్కరించుకోడానికి పునఃప్రయత్నం చేయబోతున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేయడమేగాక, ఆ ఇద్దరి రాజకీయ వేత్తృత్వాన్ని మెచ్చుకున్నారు."

రష్యాచే ఇంకో అణ్వస్త్ర పరీక్ష

వాషింగ్టన్, డిసెంబరు 21: రష్యా నిన్న ఇంకో అణ్వస్త్రపరీక్షను జరిపినట్లు అమెరికా అణుశక్తి సంఘంవారు ప్రకటించారు. ఇది ఇటీవల రష్యా ప్రారంభించిన పరీక్షలలో 35వది.



చైనా దురాక్రమణను పురస్కరించుకొని భారత్‌కు అమెరికా అధికఆర్థికసహాయం

26 శాతం పెంచాలని ఆలోచన: తక్కిన రాజ్యాలకు కూడా సిఫార్సు

న్యూఢిల్లీ, డిసెంబరు 21:

చైనా దురాక్రమణను పురస్కరించుకొని, ప్రాజెక్టుల ఖర్చు పెరగడాన్ని గుర్తించి భారతదేశానికి చేస్తున్న సహాయాన్ని పూర్వం ఇస్తున్నదానికన్నా 100 కి 20 వంతులు పెంచడానికి ఆలోచిస్తున్నట్లు తెలియవస్తున్నది.

ఇతర పాశ్చాత్యరాజ్యాలను గూడా వారు భారతదేశానికి ఇస్తున్న సహాయాన్ని ఇట్లాగే పెంచవలసిందిగా అమెరికా కోరుతున్నట్లుగూడా తెలియవస్తున్నది.

అమెరికా ఈ ఫార్ములా గూర్చి భారత సహాయకబృందం దేశాలు—బ్రిటన్, అమెరికా, పశ్చిమ జర్మనీ, కెనడా, జపాన్, నెదర్‌లాండ్సు, 1963 ఫిబ్రవరిలోనో, లేక మార్చి మొదటి వారంలోనో సమావేశమై చర్చిస్తాయి.

క్రిందటిపారి సమావేశంలో ఈ రాజ్యాలు భారతదేశం తృతీయ ప్రణాళిక చివరి మూడు సంవత్సరాల నిర్వహణకు 1200 కోట్ల రూపాయల విదేశీద్రవ్యాన్ని సహాయం చేయగలమని ప్రకటించారు. మొదటి రెండు సంవత్సరాలకు గూడా ఇట్లాగే సహాయంచేస్తున్నారు.

ఇప్పుడు అమెరికా చేస్తున్న సిఫార్సుమేరకు ఈ 1200 కోట్ల రూపాయల విదేశీ ద్రవ్యం సహాయాన్ని పూర్వం అనుకున్నట్లు మూడు సంవత్సరాలలో రెండు సంవత్సరాలలోనే సమకూర్చవలసి వుంటుంది. పోతే భారత తృతీయ ప్రణాళికలో మిగిలే చివరి ఒక్క సంవత్సరానికి అదనపూర్యం ఇచ్చిన సహాయంలో 20 శాతం మదింపుచేసి ఆమొత్తాన్ని ఇవ్వవలసివుంటుంది.

ఇట్లాచేస్తే భారతదేశానికి పాశ్చాత్యదేశాల వల్ల తృతీయ ప్రణాళిక నిర్వహణకుమీరా 240 కోట్ల రూపాయల విదేశీ ద్రవ్యం సహాయంగా లభిస్తుంది.

ఈ మధ్య శ్రీ అలగ్జాండర్ స్టీవెన్‌సన్ అనే ప్రపంచ బ్యాంకు ఉన్నతోద్యోగి నాయకత్వాన ఒక బృందం భారతదేశం ఆర్థికాభివృద్ధికి ఎంత మొత్తం సహాయం ఈ తృతీయ ప్రణాళిక కాలంలో కావలసివుంటుందో పరిశీలించి పోయింది. ఈ సహాయం అవసరాలకు, అమెరికా, బ్రిటన్ మొదలైన రాజ్యాలు ఇస్తున్న సైనిక సహాయానికి ఏమీ సంబంధం లేదు. చైనా ఇంకో దండయాత్ర సాగిస్తే ఇచ్చే సహాయానికి ఈ అవసరాలను తీర్చడానికి ఇచ్చే సహాయానికి గూడా ఏమీ సంబంధంలేదు. ఇట్లా శ్రీ స్టీవెన్‌సన్ బృందం జరిపిపోయిన పరిశీలనాంశాలు గూడా భారత సహాయకబృందం రాజ్యాల సమావేశంనాటికి నివేదిక రూపంలో సిద్ధం అవుతాయి.

తాము ఇస్తున్న సైనిక సహాయానికీ, ఆర్థికాభివృద్ధికోసం ఇస్తున్న సహాయానికి సంబంధంలేదని, వుండదని బ్రిటన్, అమెరికాలు భారత్‌కు హామీ ఇచ్చాయి.

పోతే ఇప్పుడు శ్రీ స్టీవెన్‌సన్ బృందం భారతదేశానికి ఆర్థిక సహాయాన్ని ఇస్తూ వుండటమేగాక, దానిని హెచ్చించాలని గూడా సిఫార్సు చేయగలదని అభిజ్ఞులు భావిస్తున్నారు.

చైనా దండయాత్రవల్ల భారత ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలలో వచ్చిన, రాగల ఒడుదుడుకులనుగూర్చి కూడా శ్రీ స్టీవెన్‌సన్ బృందం పరిశీలన చేసింది.

భారతదేశంలో ఈ బృందం 5 నాలుగు పాటు గడిపారు. ఆ సందర్భంలో వారు ఉన్నత ప్రభుత్వోద్యోగులతోను, ప్రణాళికా సంఘంతోను చర్చలు సాగించారు.

చైనా దండయాత్రవల్ల భారతదేశం ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలలో పెద్ద మార్పు లేమి వుండవని, ప్రధాన కార్యక్రమం యథాతథంగా కొనసాగుతుందని, ఆర్థిక అభివృద్ధిరేటు తగదని, ఈ బృందంవారు ఈ చర్చల అవతరం నిర్ణయించుకున్నారు.

నాఫెన్.

తక్కువగా మాట్లాడండి ఎక్కువగా పనిచేయండి

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో. 27 న పెకింగ్‌కు ప్రయాణమవుతారు.

"చైనా యుద్ధవిరమణం ఒక యుద్ధతంత్రమే"

రక్షణకృషి ఏమాత్రం మందగించరాదని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఉద్ఘాటన

(స్వకీయ విలేఖరి) వరంగల్, డిసెంబరు 20:

"చైనా ఏకపక్షంగా ప్రకటించిన యుద్ధవిరమణ ఒక యుద్ధతంత్రము. ఈ 'యుద్ధ విరమణ'వల్ల, చైనాను భారతభూభాగంనుండి గెంటివేసేందుకు దేశంలో జరుగుతున్న యుద్ధకృషి మందగించరాదు." అని రాష్ట్ర రిపెన్యూశాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి చెప్పారు.

జనగ్వాన్‌లో జిల్లా రక్షణసంఘం ఏర్పాటు చేసిన బహిరంగసభలో మాట్లాడుతూ, చైనా యుద్ధవిరమణ ఒక యుద్ధతంత్రమని గ్రామీణ ప్రజలకు బాగా తెలియజేయాలని, అందుకుగాను తాలూకా స్థాయిలో పంచాయతీ అధ్యక్షుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి సలహాయిచ్చారు. ఈ సభలో శ్రీయుతులు వకరాలీ మీర్జా (ఎం.పి.), పి. ధర్మారెడ్డి (జిల్లాపరిషత్ అధ్యక్షుడు) ప్రసంగించారు. పట్టణ సంఘాధ్యక్షుడు శ్రీ రాగి నరసింహులు వందన సమర్పణ చేశారు.

రక్షణ నిధికిగాను రు 50171 లు జిల్లా రక్షణనిధికి నేడు అందినదని రక్షణప్రచార ఉపసంఘం ప్రకటించింది. నరకాల సమితినుండి రు 5692 లకు మూడు బ్యాంకు డ్రాఫ్టులు నరసంపేట తాలూకానుండి రు 4786 లు, వెల్లికుదురు సమితినుండి రు 969, వరంగల్ నగర రక్షణసంఘం నుండి రు 20 వేలు, జనగావన్ పట్టణ ప్రజలనుండి రు 18724 ల మొత్తాలు జిల్లా రక్షణసంఘానికి అందాయి.

జనగ్వాన్ సభలో, రక్షణనిధికి విరాళంగా 19 బంగారు ఉంగరాలు, 2 చేతిగడియారాలు, ఒక జత బంగారు గాజులు, 2 కమ్మలు, చేతిగడియారం గొలుసు, వెండిగొలుసు, 16 పెన్‌లు మంత్రికి సమర్పించబడినవి. సభకు జిల్లా కలెక్టరు అధ్యక్షత వహించారు.

షాంఘైలో భారతీయుల వ్యాపారం బంద్

స్వదేశానికి ప్రయాణం

హాంగ్‌కాంగ్, డిసెంబరు 19. షాంఘై భారతీయులలో చాలామంది తమ వ్యాపారం మూసివేసి స్వదేశానికి బయలుదేరాలని నిశ్చయించుకున్నారు. సాధ్యమైనంత త్వరలోనే తమ వ్యాపారాన్ని విరమించుకోవలసిందిగా చైనా అధికారులను కోరారు. వృత్తిలో ఇబ్బందులు, తక్కువలాభాలు, తమ నిర్ణయానికి కారణంగా పేర్కొన్నారు.

షాంఘైలో భారత కాన్సులేట్‌ను ఈనెల 15 న మూసివేయడం, భారత-చైనా సంబంధాలు విషమించడం, అసలు కారణంగా ఇక్కడ భావిస్తున్నారు. చైనా అధికారులు పరిస్థితిని మళ్ళీ సరిశీలిస్తామని హామీ నివ్వారట.

ఇండోనీషియాకు మలయా అధిక్షేపణ

బ్రూనీవిప్లవకారులకుమద్దతు శ్రీ సూకర్ణో ప్రకటన

కౌలాలంపూర్, డిసెంబరు 19: బ్రూనీ తిరుగుబాటుపై ఇండోనీషియాపట్ల మలయా ప్రధాని శ్రీ టుంకుఅబ్దుల్ రహ్మాన్ పట్టుదలగా విరోధవైఖరి నవలంభిస్తున్నారని ఇండోనీషియా విదేశాంగమంత్రి మ. సుబంద్రియో యిటీవలచేసిన ప్రకటనపై మలయా నేడు ఇండోనీషియాకు అధిక్షేపణను సంపిందని అధికారవర్గాలవారు చెప్పారు.

ఈ అధిక్షేపణ పత్రాన్ని ఇండోనీషియా ప్రభుత్వానికి అందజేసేందుకు మలయారాయబారి శ్రీ డాటో కమరుద్దీన్ నేడు జకార్తాకు బయలుదేరి వెళ్లారు. డా. సుబంద్రియో ప్రకటన దురదృష్టకరమైనట్టిదని మలయా ప్రభుత్వం అభివర్ణించింది.

ఇది యిరాఉండగా, బ్రూనీలో తిరుగుబాటును బలపరచవలసిందని, అలా చేయనివారు ఆత్మవంచకులేనని ఇండోనీషియా అధ్యక్షుడు శ్రీ సూకర్ణో నేడు ఇండోనీషియా ప్రజలకు సందేశాన్నిచ్చారు.

బ్రూనీ తిరుగుబాటు దారులలో ఇండోనీషియన్లు కల్పించుకోవడం మలయాపై విరోధచర్య కాగలదని; సుబంద్రియో ప్రకటన; అందుపై మలయా, అధిక్షేపణ; సూకర్ణో సందేశ ప్రకటన యివన్నీ మలేసియా సమస్యా ఏర్పాటును త్వరితం చేయగలవని పరిశీలకులు చెబుతున్నారు.

మలేసియా సమస్యా ఏర్పాటుకు దాదాపు ప్రాథమిక చర్యలన్నీ నేడు ఖరారు చేయబడిన వనితెలుస్తున్నది.

మునిసిపల్ ఉపాధ్యాయుల జీతాలు

విద్యాధికారులకు విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబర్ 21: రాష్ట్ర శాసనపరిషత్తులోని ఉపాధ్యాయ ప్రతినిధులు, శ్రీయుతులు ఎస్. రామకృష్ణయ్య పి. శ్రీరామమూర్తి, సి. హెచ్. లక్ష్మయ్య డైరెక్టరేటు, సచివాలయ స్థాయిల్లోని నిర్వాహకులను కలుసుకుని వారికి మునిసిపల్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కరువుభత్యాన్ని ప్రతిపదిక జీతంతో విలీనంచేస్తూ ప్రభుత్వం ఇంకా ఉత్తర్వులు జారీ చేయలేదని విన్నవించారు.

గుంటూరు మిల్టిపర్పస్ హైస్కూలు ఉపాధ్యాయులకు పెక్కు నెలలనుండి జీతాలు అందనందున వారు ఇబ్బందులకు లోనవుతున్నారనే సంగతినికూడా ప్రతినిధులు అధికారులదృష్టికి తెచ్చారు.

పెకింగ్ రేడియోలో హిందీవార్తలు చదివేస్త్రీ

కాలింగ్ పాంగ్‌లో జన్మించిన చైనావనిత

న్యూఢిల్లీ, డిసెంబరు 20: పెకింగ్ రేడియోలో హిందీవార్తలు దనివే 'ఎర్లీ పెరిల్' చైనా జాతీయురాలేనని కాని ఆమె కాలింపాంగ్‌లో జన్మించిందని అచటనే విద్యాభ్యాసం చేసిందని ఇటవలికి చేరిన విశ్వసనీయమైన వార్తలు తెల్పుతున్నవి.

ఆమె వయస్సు 18 ఏళ్ళు. పెకింగ్ రేడియోలో చేరేముందు ఆమె కాలింపాంగ్‌లోని ఒక ఇంగ్లీష్ కాన్వెంటులో చదువుకున్నది.

ఆమె హిందీ చాలా చక్కగా మాట్లాడుతుంది. అందువల్ల చైనాఅధికారులు 'హిందీ—చీనీ భాయ్—భాయ్' అంటున్న సమయంలో పెకింగ్ రేడియోలో ఈ ఉద్యోగానికి భారతీయుని వేసుకోకుండా ఆమెను నియమించటానికి నిర్ణయించారు.

పెకింగ్ ప్రచురణసంస్థలో భారతసిబ్బంది పనిచేసేవారు. కాని వారు క్రిందిటేడు తమ పనులకు రాజీనామా యిచ్చి న్యూఢిల్లీ చేరుకున్నారు. తర్వాత పెకింగ్ రేడియోస్టేషనులో భారతీయుని చేర్చటానికి చైనీయులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. (నాఫెన్)

భారత్ పట్ల నీపా ప్రజల ప్రగాఢ భక్తిప్రపత్తులు

చైనా ఆకమణకాలం కష్టాలు తొలగినందుకు సంతోషం

తేజ్‌పూర్, డిసెంబరు 21:

క్రోసింగ్ డివిజన్ ముఖ్యపట్టణం బోమ్డిలాలో భారతపాలన తిరిగి వెనక్కొన్న మీదట ఈశాన్యసరిహద్దు ప్రాంతం (నీపా) ప్రజలకు భారత్ పాలనలోకల భక్తి విశ్వాసాలకు విశిష్ట తార్కాణాలు ఒక్కటొక్కటిగా వెల్లడవుతున్నవి.

చైనీయులు బొమ్డిలాను ఆక్రమించుకొన్న వృత్తినుంచి ఆదివో చంటిపాపలోబాటు తలదాచుకొన్న ఒకయువతి భారతపాలన తిరిగి ప్రారంభమైనదని తెలిసినమీదట వెలుగునకు వచ్చినది.

మొన్నటే బొమ్డిలాకు తిరిగివచ్చిన కొందరు గ్రామస్థులు తాము అస్సామ్ మైదానాలకు పారిపోదలంటే, చైనీయులు నిరోధించినట్లు భారత అధికారులకు వెల్లడించారు.

చైనీయులు ముట్టడించినప్పుడు వీరు డిరాంగ్‌జాంగ్ గ్రామంలోవున్నారు. తలుపరి, గ్రామంవిడిచి పారకూడదని చేరుకొన్నారు. గత నవంబర్‌లో అక్కడే చైనీయులు చివరిపోరు సల్పారు. చాకూవద్ద శతువులు రారిని వెంటాడి ఘాతిపై తుపాకులు పెట్టి డిరాంగ్‌జంగ్‌కు వెళ్ళిపొమ్మన్నారట. అయితే గ్రామస్థులు యుక్తిగా తప్పించుకొని కొండప్రాంతాలకు పరారీఅయినారు. భారత పరిపాలన తిరిగి ప్రారంభమైనట్టు తెలుసుకున్న మీదటనే బొమ్డిలాకు తిరిగివచ్చారు.

ఇంకొకగ్రామంలో ఒక ప్రభుత్వోద్యోగి చైనీయులు తనమంచి రహస్యాలు రాబట్టుకోలేకుండా చేసిన పథకం గురించి తెలియవచ్చింది. అతడు తన అధికారవస్త్రాలను గోతిలో పాతిపెట్టారు. భారత పాలన తిరిగి వెనక్కొస్తుమీదట బాటిని పైకితీసి, బురదదున్నులలో వచ్చారు భారతఅధికారులు అతనికి కొత్తదున్నులిచ్చారు.

ఏమెన్ రిపబ్లిక్:

కాన్బెర్రా, డిసెంబరు 21: యెమెన్ రిపబ్లిక్‌ను ఆస్ట్రేలియా గుర్తించినట్లు ప్రధాని శ్రీ మెంజీస్ ప్రకటించారు.

చితిపై స్త్రీ తిరిగి ప్రాణం!

(స్వకీయ విలేఖరి)

వారణాసి, డిసెంబర్ 20: మణికర్ణిక శ్మశాన వాటికలో దహన సంస్కారము జరుగుతుండగా ఒక వృద్ధస్త్రీ శవానికి నేడు ప్రాణాలొచ్చాయి.

ఇక్కడికి నూరుమైళ్లలోని ఒక గ్రామంనుండి చనిపోయిందను కొన్న యీవృద్ధ స్త్రీ శవాన్ని ఆమె బంధువులు దహన సంస్కారార్థం యిక్కడికు తెచ్చారు.

శవాన్ని చితిపై పెట్టి నిప్పు అంటించారు. ఆ తరువాత కొద్ది నిముషాలోనే శవం కదలగా, శవాన్ని మంటలనుండియీవలికి లాగిచూడగా వృద్ధస్త్రీకి ప్రాణమున్నట్లు తెలిసింది.

మార్గెరిటా (అస్సాం), డిసెంబరు 20: మార్గెరిటా – లిడో ప్రాంతంలో ఇంతవరకూ 24 మంది చైనాపౌరులను (ముగ్గురు స్త్రీలతోసహా) స్థానికపోలీసులు అరెస్టు చేశారు.

మార్చిదాకా ట్రాక్టరు సైకిలుపరిశ్రమలకు లైసెన్సులు సున్నా

ప్రభుత్వ ప్రకటన: రిఫిజిరేటర్లు బ్లేడులపైగూడా శీతకన్ను

న్యూఢిల్లీ, డిసెంబరు 20: అక్టోబరు-మార్చి కాలానికి 210 పరిశ్రమలకు లైసెన్సులు ఇవ్వరాదని భారత ప్రభుత్వం నిశ్చయించింది. వీటిలో 90 ఇంజనీరింగువి, 210 తదితరమైనవి. దేశంలోను, విదేశాలకు ఎగుమతులకు కావలసిన ఉత్పత్తి సరుకులకే ఏర్పాట్లు జరిగి [illegible] ఈ నిర్ణయంచేశారు. [illegible]కు లైసెన్సు నిస్తారట. ముఖ్యమయిన ఇంజనీరింగు పరిశ్రమలలో వ్యవసాయట్రాక్టర్లు, పరికరాలు, సైకిళ్లు, సైకిలుభాగాలు, లెథ్కవేసేయంత్రాలు. వాణిజ్యకరటాలు. ఇంట్లో వుంచుకునే రెఫ్రిజిరేటర్లు, పాత్రలు, మోటారు సైకిళ్లు, స్కూటర్లుకార్లు, రేజరుబ్లేడ్లు, టైపురైటర్లు, మొదలయినవి వున్నాయి.

ఇతర పరిశ్రమలలో చెప్పదగినవి కాస్టిక్ సోడా, బీర్, ఉన్ని నూలు, కార్బన్‌టెట్రా, మాయుపట్టులో నేసిన వస్త్రాలు, కొన్ని మందులు, కర్పూరం, మ్యూస్‌ప్రింటు, సువాసన ద్రవ్యాలు, మొదలయినవి.

తక్కువగా మాట్లాడండి ఎక్కువగా పనిచేయండి

సెనిగల్‌లో రాష్ట్రగవర్నర్ల బర్తరఫ్

దేశం అంతటా కొత్త ఉద్యోగుల నియామకం

డాకర్, డిశంబరు 21: సెనెగల్‌లో అధ్యక్షుని పరిపాలన ఏర్పడిన అనంతరం 7 రాష్ట్రాలలో గవర్నర్లు పదవులనుంచి తొలగింపబడినారు. 27 జిల్లాల్లోను 14 జిల్లాల్లో కమిషనర్లుగూడా అధికారచ్యుతులైనారు. దేశాధ్యక్షుడు రాష్ట్రాలలో చేరే గవర్నర్లను నియమించారు. జిల్లాలలో డిప్యూటీ కమిషనర్లే ఇంకా కమిషనర్లుగా పని చేస్తున్నారు.

ముగ్గురు మాజీ సెనెగల్ మంత్రుల అరెస్టు

డాకర్, డిశంబర్ 19: మాజీ సెనెగల్ ప్రధాని మామాడో దియా ప్రభుత్వంలోని మంత్రులు ముగ్గురు నేడు అరెస్టయినట్లు అధికార వర్గాలవారు నేడు వెల్లడించారు. శ్రీ దియా నిన్ననే అరెస్టయినారు.

సెనెగల్ అభివృద్ధి సంఘం తాలూకు ఒక రాజకీయ సమావేశంలో ముగ్గురూ, శ్రీ దియాను బలపరచి ఉన్నారు. ఈ సమావేశం క్రిందటి శని అదివారాలలో జరిగింది.

అధ్యక్షుడు లియోపోల్డ్ సెంగోర్ నేడు ప్రకటించిన కొత్త మంత్రివర్గంలో దియా ప్రభుత్వానికి చెందిన మంత్రుల్లో నీడుగురు ఉన్నారు.

కొత్త ప్రభుత్వానికి అధ్యక్షుడు సెంగోర్ ప్రధానిగా ఉంటారు.

జనీవా, డిసెంబరు 21: జనీవా నిరాయుధీకరణ సమావేశం జనవరి 15 దాకా వాయిదా పడింది.

షాంఘైలో రష్యా వాణిజ్యసంస్థ మూసివేత

చైనా-రష్యా సంబంధాలు క్షీణిస్తున్న సూచన

పెకింగ్, డిసెంబరు 20: చైనా ప్రధాన రేవు పట్టణమైన షాంఘైలోని తన వాణిజ్య, నౌకారవాణా సంస్థలను సోవియట్‌యూనియన్ ఈ సంవత్సరాంతంలోగా మూసివేయవలసిందని ఇక్కడి దౌత్యవర్గాలవారికి విశ్వసనీయమైన సమాచారం అందింది.

అయితే ఈ సమాచారం అధికారబద్ధంగా ఇంకా ధృవపడలేదు. కారణాలుకూడా తెలియలేదు.

ఈ మూసివేతవల్ల చైనా—సోవియట్ యూనియన్ సంబంధాలు క్షీణించిపోతున్న సూచన కనిపిస్తోందని దౌత్య పరిశీలకులు భావిస్తున్నారు.

షాంఘైలో చకోస్లావెకియా కాన్సులేట్—జనరల్ కార్యాలయం ఉన్నది. కాని ఆ కార్యాలయం అధికారి త్వరలో స్వదేశానికి తిరిగి వెడుతున్నారు, ఆ పదిలో మరొకరు నియుక్తులైనట్లు తెలియలేదు.

ఇక షాంఘైలో మిగిలే తూర్పు యూరప్ రాజ్యాల వారిలో, అధికసంఖ్యాకులు పోలిష్ నౌకారవాణాసంస్థ ప్రతినిధులే. వీరు వెళ్లిపోయే సూచన ఏమీ కనిపించటంలేదు.

సోవియట్ యూనియన్ షాంఘై, హార్బిన్ నగరాలలోని తన కాన్సులేట్లను సెప్టెంబర్ మాసాంతంలో మూసివేసింది.

అమ్మకం ప్రకటన

మిరపనారు అమ్మకము

మంచి రకం మిరపనారు అమ్మకమునకు గలదు. వివరములకు: కాజీగుడ్డ మోహన్‌దాసు, నటరాజ — విజయవాడ — 6.

సాహినీస్ సినిమా
కాజరుమూరి థియేటర్
పాండీబజార్, టి.నగర్, మద్రాసు—17.
23-12-62 ఆదివారం సా॥ 12 గం॥లకు
త్యాగయ్య కెమ్లో — చంద్రవిత్రాల్లో కెమ్లో
పంక్చరి సాహస చిత్రం
"బ్రతుకు తెరువు" (తెలుగు)
శనాగేశ్వరరావు శసావిత్రి శరలంగి శరంగారావు

వాయిదా చెల్లింపులపై

సైకిళ్లు, రేడియోలు, టెలివిజన్ యంత్రాలు, చేతిగడియారములు, సింగర్, గ్రిల్ మెషీనరీలు కొంటే సామ్మ చెల్లించే ఆకర్షణీయమైన షరతులపై సెందండి. నేడే ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.
KUBER FINANCE (P) LTD.,
(AU) AMRITSAR-5.

బేరము అమ్మకము

కొత్తగా నిర్మించి తూనీ కోతకులు, అందరు కోరేమూలాలో యున్నచో 20-11-62 తేదీన దిగుమతి అయిన వాటిని విక్రయించుటకు యీ క్రింది సంతకందారుని ఆఫీసులో తేది 3-1-63 సా॥ 11 గంటలకు నేరం అమ్మకము జరుపబడును.

పాడక్ నిడువులు	...	32 అడుగులు
పాడక్ కుఱుచలు	...	14 „
బాదం నిడువులు	...	55 „
కాక్కో నిడువులు	...	10 „
గురుజన్ నిడువులు	...	114 „
మేలుజాతి గట్టి కలప నిడువులు		50 „
స్టాండర్డ్ గట్టి కలప నిడువులు		25 „

పాటలో పాల్గొనదలచిన వారందరు పాట ప్రారంభమునకు ముందుగా రు. 500/- చెల్లించి, పాట ముగిసిన తర్వాత పాట మొత్తములో 25% చెల్లించవలెను. ఇతర వివరాలకు యీ క్రింది సంతకందారుని సంప్రదించి గోరు మైనది. పి. ఎం. తిమ్మయ్య,
అసిస్టెంటు కన్‌సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, అందమాన్ గవర్నమెంటు టింబర్ డిపో, ఫోన్: 23795 || మద్రాసు-9.

దక్షిణ రైల్వే - టెండరు నోటీసు

రైల్వే డిపార్టుమెంటువారిచే నడుపబడుచున్న కేటరింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్లు ఉపయోగానికై, టిన్ను ఒకటికి 1.5-5 బరికో నికరం తూకంగల ఒక వెయ్యి టిన్నులు శుద్ధిచేసిన ఎనగనూనె సప్లయిచేయుటకై చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు (కేటరింగ్) దక్షిణ రైల్వే, మద్రాసు-3 వారిచే సీలువేసిన టెండర్లు అందుకొనబడును.

టెండరు ఫారము ఒకటికి రు. 5/- వంతున అమ్మబడు ఆఖరు తేది	31-12-1962 సా॥ 3 గంటలవరకు
ఎర్రెన్నెస్సు సొమ్ము రు. 900/- చెల్లించుటకు ఆఖరు తేది	3-1-1963 సా॥ 3 గంటలవరకు
టెండర్లు దాఖలుచేయుటకు ఆఖరు తేది	7-1-1963 సా॥ 3 గంటలకు

టెండరు ఫారముల ఖరీదు క్రింద చెల్లించే మొత్తములను, ఎర్రెన్నెస్సు సొమ్ముక్రింద చెల్లించే మొత్తమును స్వయముగాగాని, మనియార్డరుద్వారాగాని రొకముగా మాత్రమే చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు-3 వారికి చెల్లించవలెను. టెండరు ఫారములు ఋతరులకు మార్చుకూడదు. దానికై చెల్లించిన సొమ్ము తిరుగు జమరాదు. ఇతర వివరములకు టెండరు డాకుమెంట్లలో చూడనమ్మును.
మద్రాసు-3. 18-12-62. || చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

టెండరు

ఫోటోగ్రాఫర్ అప్లయ్. డార్కరూం వర్కర్: ఫోటోగ్రఫీ రీటచింగ్, ఫినిషింగ్, కలరింగ్, పౌడర్ ఫినిషింగ్ నందు అనుభవంగల ఆర్టిస్టు కూడా, అనుభవము గల డార్కరూం వర్కర్ కావలెను. పూర్వానుభవములో జరభాగ్రుచేయ వలెను. ORIENTAL PHOTO ART STUDIO, Urban Bank Road, Berhampur (Ganjam - Orissa)

దండకారణ్య - బలంగిర్ - కిరిబురు రైల్వేప్రాజెక్టులు, వాల్తేరు

టెండరు నోటీసు

నం. కెబి/15 బి/62 తి14-12-62

"కొత్తవలసి - బైదిల్ల కొత్త రైల్వే లైను నిర్మించు సందర్భములో కోరాపుట్ బల్లార్లో గ్రూప్ VI యొక్క 14/14 (మైళ్ళు 14-45 నుండి 14-79 వరకు, యిందు 75950 నుండి 77800 వరకు) సెక్షనులో మట్టిపనులు చేయుటకు, 5 వ టెండరు టనులు ముఖమును నిండు ఆకారము గల రెమ్మటకై ప్రధమత్రవ్వడాలు నిస్తరింప చేయుటకు, యింకా అనేక యితర పనులు చేయుటకు" అనుభవమరులైన కంట్రాక్టర్ల నుండి నిర్మయించిన ఫారములో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు 22-1-1963 తేదీ సా॥ 3 గంటలవరకు అందుకొనబడి అదే దినము సా॥ 3-30 గంటలకు యీ క్రింది సంతకదారుని ఆఫీసులో తెరువబడును. టెండరుయొక్క యెర్నెస్టు సొమ్ము రు. 20000.

2. కాంట్రాక్టు షరతులు పగ్గెరాలతో నున్న టెండరు ఫారములు, కావలసినవారు యీ క్రింది సంతకదారుని ఆఫీసునుండి 21-1-63 తేదీలోగా పనిచేయు యేదినమున నైనా, నెట్టు ఒకటికి రు. 20/-(యిరవై రూపాయలువంతున మాత్రం)రొకంగా-(యీ మొత్తము తిరుగరాదు)-డివిజనల్ సేమాస్టరు, దండకారణ్య బలంగిర్ కిరిబురు రైల్వే ప్రాజెక్టులు, జగదల్పూరువారికి స్వయముగా గాని, మనియార్డరుద్వారాగాని చెల్లించి పొందిన రశీదు దాఖలుపర్చి, పొందవచ్చును.
చీఫ్ ఇంజనీర్,
దండకారణ్య బలంగిర్ కిరిబురు రైల్వే ప్రాజెక్టులు, జగదల్పూరు.

వాడకందార్ల సంఘాలు

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, డిశం 19: ధరలు పెరగకుండా చూచేందుకు మైసూరు ప్రభుత్వం రాష్ట్రమంతటా 20 వాడకందార్ల హోల్‌సేల్ సహకార సంఘాలు, 400 ప్రాథమిక సహకార సంఘాలను ఏర్పాటు చేస్తున్నది. 1963 లో 9 హోల్‌సేల్ సహకార సంఘాలు, 240 ప్రాథమిక సహకార సంఘాలను ఏర్పాటు చేయదలిచింది. ఈ విషయమై మద్రాసులో యీ నెల 21 న దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమై చర్చిస్తారు. కేంద్రపథకం క్రింది కొద్ది రాష్ట్రాలలో యిలాంటి వాడకందార్ల సహకార సంఘాలు ఏర్పాటు చేయబడుతున్నవి.

అడ్వాన్సు పొందండి

300, 600 లేక 1200రూ॥, 50న.పై. రూ॥1 లేక 2 రూ॥చొప్పున ఎతిరోజా, రెండు యేండ్లలో తిరిగి చెల్లించువద్దతిపై పొందండి. ఇంగ్లీషులోనే ఉత్తరాలు వ్రాయండి.
SUJATA (Pri) LTD.,
(40), Qutab Road, Delhi.

3 వ విజయవంతమైన వారం
అశోక్ (మద్రాసు) లో

రోజూ 2-45; 6-15 & 9-45 గంటలకు
మహాల్, మధుమతి చిత్రాల తర్వాత, అనిశ్చిత, నిగూఢ, ఉద్రేకం, భయానకములతోను నృత్యాలు, గీతాలతో చిత్రించిన చిత్రం
శకీల్, అజిత్, భగవాన్ నటించిన
TOWER HOUSE
టవర్ హౌస్
సంగీతం: డైరెక్షన్:
అవార్డ్ విన్నర్ రవి || ఎన్. ఎ అన్నారి
మెహతా పిక్చర్సు రిలీజు

ఇండియన్ కంపెనీలచట్టము విషయములోను, జనరల్ & కమర్షియల్ సర్వీసెస్ లి॥ మద్రాసు వారి విషయములోను, 485 సెక్షన్ ననుసరించి నోటీసు

ఈ క్రింద వివరించిన ప్రత్యేక తీర్మానము 7-12-62 వ తేదీన 2/19 ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1లో జరుపబడిన వాయిదాపడిన వార్షిక సర్వసభ్య సమావేశములో ఆమోదింపబడినదని యీ ప్రకటన ద్వారా నోటీసు యివ్వడమైనది.

"వర్కింగ్ కేపిటల్ లేకున్న కారణముగా యీ కంపెనీ అనేక సంవత్సరాలుగా పనిచేయక నున్నందునను, అట్టి మూలధనము సమకూర్చుటకు అవకాశములు లేనందునను, కంపెనీ క్రెడిటర్ల వాల్యంటరి వైండింగు వద్దతి ద్వారాయు యీ కంపెనీ వాల్యంటరీగా వైండింగు చేయవలసినదని తీర్మానించడమైనది" ఈ తీర్మానమును కంపెనీ క్రెడిటర్లపై సమావేశమునందును మరియు వారు 30-11-62 తేదీ జరిపిన సమావేశమందును ఆమోదింపబడినది. ఫార్ ది జనరల్ & కమర్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.,
(క్రెడిటర్ల వాల్యంటరీలిక్విడేషన్‌లోనున్న కం.)
బి పురుషోత్తం & కంపెనీ,
(క్రెడిటర్స్ వాల్యంటరీ లిక్విడేటర్స్.

గుంటూరు మునిసిపాలిటీ, గుంటూరు

టెండరు నోటీసు

మా ఆఫీసు 'S' బ్లాకు ఒక సిలిండరుగల ఆరు టన్నుల మార్టల్ కంపెనీ స్టీము రోడ్ రోలరుకు కావలసిన స్పేరు భాగములు సప్లయి చేయుటకు సీలువేసిన టెండరులు యీ దిగువ సంతకముచేసిన వారిచే 29-12-62 తేదీన 3 గంటలు (PM) వరకు పుచ్చుకొనబడు తేదీన 4 గంటలకు తెరువబడును. ప్రతి టెండరరు రు. 200 మున్సిపల్ ఆఫీసులో డిపాజిట్టు చేయవలెను. టెండరు పెట్టదలచిన వారు కోరినచో రోలరుకు కావలసిన భాగముల వివరములు పంపబడును. టెండరును వారి వారి లెటరు హెడ్‌గల కాగితములమీద దాఖలు చేయవచ్చును. ఇతర వివరములు మా ఆఫీసు నుండి పొందవచ్చును.
(సం) వి. సూర్యనారాయణరావు:
కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు.
మున్సిపల్ ఆఫీసు, గుంటూరు. 18-12-62.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

పనిపేరు: తాడేపల్లి ట్రాన్‌షిప్‌షెడ్ పద్ధతి సరకులను ఐండ్లనుండి మార్చుటకు, యెత్తుటకు, దించుటకు యింకా సరుకు వగైరా యితరమైన పనులు చేయుటకు.

పైపనికి నిర్ణయించిన ఫారములో యీ క్రింది సంతకముదారుచే 21-1-63 తేదీ మ॥ 12 గంటలవరకు సీలువేసిన టెండర్లు అందుకొనబడును. నిర్ణయించిన టెండరు ఫారము, మరియు యితర సాధారణ టెండరు షరతులు కావలసినవారు డివిజనల్ సూపరింటెండెంటు (కమర్షియల్) విజయవాడవారికి దరఖాస్తుచేస్తూ, సదరు దరఖాస్తుతో, పై టెండరు ఫారము వగైరాల సెట్టు ఒకటికి రు. 10/- వంతున డివిజనల్ పే మాస్టర్, విజయవాడవారికి 16-1-63 తేదీ మ॥ 12 గంటలకు మించకుండా చెల్లించి పొందిన రశీదును జతపర్చి, పొందవలెను. ఈ సొమ్ము ఏ స్థితిలోను తిరుగు జమరాదు. ప్రతి టెండరు వెంట రు. 6,000 యెర్నెస్టు సొమ్ముక్రింద చెల్లించవలెను. ఈ సొమ్ము 18-1-63 తేదీ మ॥ 12 గంటలకు మించకుండ చెల్లించవలెను. టెండర్లు 25-1-63 తేదీన జనరల్ మేనేజరు (కమర్షియల్) మద్రాసు-3 వారి ఆఫీసులో తెరువబడును. ఇతర వివరములు డివిజనల్ సూపరింటెండెంటు (కమర్షియల్) విజయవాడ ఆఫీసునుండి తెలిసికొనవచ్చును.
డివిజనల్ సూపరింటెండెంటు.
17-12-62. విజయవాడ.

క్రీడారంగం

హైదరాబాద్‌తో పోటీచేయనున్న మైసూర్ క్రికెట్ జట్టు ఎన్నిక

బెంగుళూరు, డిసెంబర్ 21: సెంబర్ 22 వ తేదీ శనివారంనుంచి యిక్కడి సెంట్రల్ కాలేజి న్యూ గ్రౌండ్స్‌లో హైదరాబాద్‌తో పోటీ చేయగల మైసూర్ క్రికెట్ జట్టుకు జి. కస్తూరి రంగన్ నాయకుడుగా ఎన్నికైనారు.

రంజీట్రోఫీ జాతీయ క్రికెట్ దక్షిణ మండలం విజేతలెవ్వరో తేలడానికి ఈ పోటీ అవకాశమిస్తుంది.

దక్షిణమండలం విజేతలు మందరరాజన్ ట్రాఫీకి అర్హులౌతారు.

వీళ్లెవ్వని ఎక్కువ పాయింట్లు సంపాదించేందుకు హైదరాబాద్ సర్వం పొడ్డుమన్నది. లోగడ మైసూర్-హైదరాబాద్‌ల మధ్య 13 సార్లు రంజీట్రాఫీపోటీ జరిగింది. రేపటిచుంచి జరిగేది 14 వది.

ఇంతవరకు మైసూర్ జట్టు ఆంధ్ర, మద్రాసులతో పోటీచేసి 11 పాయింట్లు మాత్రమే గడించి వున్నది. మద్రాసు జట్టు కేరళ, హైదరాబాద్, మైసూర్‌లతో పోటీ చేసి 23 పాయింట్లు గడించి వున్నది. హైదరాబాద్ టీమ్ కేరళ, మద్రాసులతో పోటీచేసి 14 పాయింట్లు సంపాదించింది

మైసూర్ టీముకు క్రిందివారు ఎన్నికైనారు.

జి. కస్తూరిరంగన్ (కెప్టెన్), ఎస్. కృష్ణమూర్తి (వైస్‌కెప్టెన్), ఎస్. నజారెత్, కె. ఆర్. రాజగోపాల్, వి. సుబ్రహ్మణ్యం. కె. వాసుదేవమూర్తి, ఎస్. కృష్ణ, వై. బి. పటేల్, ఐ.డి.ఎస్. ప్రసన్న, సజ్జల్‌హుస్సేన్, హెచ్. టి. భాస్కరరావు, ఎస్. జి. లక్ష్మీనారాయణ, ఏ. రామకృష్ణప్ప, దయానంద్ కామత్, ఏ. వి. జగన్నాథ్.
మేనేజర్: కాకితారాపోరే.

అనంతపురంలో రంజీ ట్రోఫీపోటీ

అనంతపురం, డిసెంబరు 19: ఈ నెల ఖరున అనంతపురములో రంజీట్రోఫీ క్రికెటు పోటీ ఏర్పాటు చేయబడినది. మ్యాచ్ జరుగు మూడుదినములకు సీజన్‌టికెట్లు అమ్మి వచ్చిన మొత్తము దేశీయరక్షణనిధికి సమర్పించుటకు తీర్మానించుకొన్నారు. టికెట్లు 25, 10, 5, 3, 1 రూపాయలుగా నిర్ణయింపబడినది. పోటీ హైదరాబాదు టీముకు ఆంధ్ర టీముకు జరుగును. (స్వ. వి.)

హైదరాబాద్‌లో మద్రాసు జూనియర్ క్రికెట్ జట్టు

పోటీల వివరం

మద్రాసు, డిసెంబరు 20: హైదరాబాద్‌లో క్రికెట్ పోటీలలో పాల్గొనేందుకై మద్రాసు క్రికెట్‌సంఘం జూనియర్ జట్టు నేడు గ్రాండ్‌ట్రంక్‌ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి వెళ్లింది.

పోటీలు జరిగేస్థలం, తేదీలు వగైరా దిగువ తెల్పబడినవి.

డిసెంబర్ 22, 23—సికిందరాబాద్ యూనియన్ క్రికెట్ క్లబ్‌తో జింఖానా గ్రౌండ్‌లో పోటీ.

డిసెంబరు 25 డక్కన్ బ్లూస్ క్రికెట్ క్లబ్‌తో ఫతేమైదానంలో పోటీ.

డిసెంబరు 26—రోడ్ ట్రాన్‌స్పోర్ట్ రిక్రియేషన్ క్లబ్‌తో జింఖానా గ్రౌండ్‌లో పోటీ.

డిసెంబర్ 26 ఉస్మానియా యూనివర్సిటీతో జింఖానా గ్రౌండ్‌లో పోటీ.

డిసెంబర్ 29, 30, 31 హైదరాబాద్ జూనియర్ టీముతో ఫతేమైదానంలో పోటీ.

శ్రీకాకుళం క్రికెట్ మ్యాచీలో నిధి వసూళ్లు

శ్రీకాకుళం, డిసెంబర్ 20: 17 వ తేదీన యిక్కడ జరిగిన క్రికెట్ మ్యాచీలో కలక్టర్స్ ఎలెవన్ టీము టౌన్ ఎలెవన్ టీమును ఓడించింది.

"విజయానికి వోటు" అనే తీటీ చుట్టబడిన దిబ్బెనను ప్రేక్షకులపద్దకు తీసుకొని వెళ్ళగా రక్షణనిధికి రూ. 83-63 నయాపైసలు వసూలైనవి.

జాతీయ ఫుట్‌బాల్

మద్రాసు, పంజాబ్ టీముల ఎన్నిక

మద్రాసు, డిశంబరు 20: డిశంబర్ 23 వ తేదీనుంచి బెంగుళూరులో జరుగగల జాతీయ ఫుట్‌బాల్ పోటీలకు మద్రాసు, పంజాబ్ టీములు ఎన్నికైనవి.

విమ్కో ఫుట్‌బాల్ బాలగోపాల్ మద్రాసు జట్టుకు నాయకత్వం వహిస్తారు.

హైదరాబాద్ షటిల్ కాక్‌టీమ్ ఎన్నిక

హైదరాబాద్, డిశంబరు 21: బెంగుళూరులో నేడు ప్రారంభంకానున్న జాతీయ షటిల్‌కాక్ బాడ్మింటన్ పోటీలలో హైదరాబాద్ జట్టు సభ్యులుగా క్రిందివారు పాల్గొంటారు.

శ్రీయుతులు బండి ఆంటోనీ (కెప్టెన్), నాయకాంతగిరి, జరూల్ హస్సన్, అబ్దుల్ షహీద్ శ్రీమతులు సరోజినీసింగ్, సుల్తానా ప్రసన్న శ్రీమాలి, మహబూబ్ అలీ.

ఎస్. సి. సి. కార్యకలాపాలకు మార్పులు

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రత్యేక ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 17: ఎస్. సి. సి. కార్యకలాపాలలో మరుగుగా పాల్గొనే విద్యార్థులకు ప్రతి సబ్జక్టులోను నూటికి పిరు మార్కులు కలపాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం నిశ్చయించినట్లు నిన్న ఇక్కడ ఎన్.ఆర్. ఎల్. సి: వి. ఆర్. (ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ వైస్-చాన్సలర్ డాక్టర్ ఎ. ఎల్. నారాయణ తెలియజేశారు. ప్రిన్సిపాల్ శ్రీ డి. వి. కృష్ణయ్య స్వాగతం చెప్పారు.

నేటి అత్యవసర పరిస్థితిలో విద్యార్థులు సమైక్యత, క్రమశిక్షణ, కృత నిశ్చయాలతో వ్యవహరించవలసి ఉన్నదని శ్రీ నారాయణ హెచ్చరించారు. విరివిగా ఎన్. సి. సి. లో చేరి దేశసేవకుగల అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

విద్యార్థులలో క్రమశిక్షణ లేకపోవడానికి తలిదండ్రులు, దేశంలోని పరిస్థితులు కొంతవరకు కారణమని అంటూ క్రమశిక్షణ నెలకొల్పడానికి తీవ్రకృషి జరగవలసి ఉన్నదన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ కాలేజి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వెంకట్రావమన్ మాట్లాడుతూ రాజకీయ విభేదాలు విడనాడి వివిధవర్గాలవారు దేశరక్షణకు కృషిచేయవలసి ఉన్నదన్నారు.

ఓరియంటల్ కాలేజిసందర్శన

డాక్టర్ ఎ. ఎల్. నారాయణ నిన్న స్థానిక ఓరియంటల్ కాలేజినికూడా సందర్శించి, అక్కడ అధ్యాపకుల విద్యార్థుల సమావేశంలో మాట్లాడారు. సభకు డాక్టర్ జంధ్యాల దక్షిణామూర్తి అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ శ్రీ వి. వి. ఆర్. సోమయాజులు స్వాగతం చెప్పారు. శ్రీ పైడిపాటి సుబ్బరావు శాస్త్రి స్వాగత పద్యాలు చదివారు.

ఇంగ్లీషు బోధించే కళాశాలలకున్న విలువ తెలుగు, హిందీ, సంస్కృత భాషలను బోధించే ఓరియంటల్ కళాశాలలకుకూడా ఉన్నదని అన్నారు. ఉపాధ్యాయులు రాజకీయాలకు ప్రవేశించి పోకుండా విద్యాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ఉత్తమ పౌరులను రూపొందించడంలో తమ కర్తవ్యాన్ని నిర్వహించవలసి ఉన్నదన్నారు.

శ్రీ రాయప్రోలు సుబ్బారావు ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యానికి సుబోధకంగాఉండే తేటతెలుగుభాషలో రచనలు సాగాలన్నారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

ఆదివారం, డిసెంబరు 23

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ (విజయవాడ నుండి రిలే) 6-35 కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 7-15 నేటి విశేషం 7-20 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7-30 అమరవాణి సంస్కృత కార్యక్రమం 7-45 సుబద్ధ సంగీత్ 8-15 హిం. వా. 8-30 ఇండియన్ మార్చ్‌ట్యూన్స్ 8-35 సుబద్ధసంగీత్ 8-45 పిల్లలకు పాటలు 9. బచ్చోంకేలియే 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ 1. రంగుల్లో స్త్రీల కార్యక్రమము 2. వాతావరణ సూచన, 2-10 ఉ. వా. 2-20 బాలవిహారం పిల్లల కార్యక్రమము 3. వీలునామా నాటిక డి. వి. వరదరాజు 4. ప్రసార సమాప్తి.

సా॥ 6. స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 నగరవాణి హైదరాబాద్ డైరీ 7-15 పెర్‌ఫెక్ట్ షేర్: స్త్రీయకవిత (ఉర్దూ) 7-30 బి వరె 9-15 ఉ. వా. 9-30 (ఢిల్లీనుంచి రిలే) 9-45 బి వరె 11 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

6-30 ఎ వరె 7-15 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8 ఎ వరె 8-30 వి. సరస్వతి: వీణ 9-30 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వరె 2-10 సుబద్ధ సంగీతము 2-20 ఎ వరె 4 ప్రసార సమాప్తి.

(60. 12 మీటర్లు)

సా. 6 ఎ వరె 6-20 గ్రామ. కార్య. 7-15 (గ్రామ. కార్య. 7-30 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే) 9-15 ఎ॥ వి. ఆర్. వాద్యగోష్ఠి 9-30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే) 11 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం తిరుప్పావై 6-35 ప్రసార తరంగిణి 6-45 భక్తిరంజని: దీక్షితదాస్ కృతులు 7-15 నేటి విశేషం 7-20 సంగీత శిక్షణ 7-35 అమరవాణి (హైదరాబాదునుండి రిలే) 7-45 త్యాగరాజస్తుతి సమ్మాన్యాయం 8-15 హిం. వా. 8-30 పాంచెల్లి, పిల్లల కార్యక్రమం 9-00 వార్తాసంగ్రహం 9-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 గోపాలకృష్ణ: విచిత్రవీణ 1-00 చల్లసర్లి కృష్ణమూర్తి 1-30 లలిత సంగీతం: తోమ్మల శ్రీరామమూర్తి 2-00 ప్రసార సమాప్తి. 3-00 నాటిక (హైదరాబాదునుండి రిలే) 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 గ్రామస్థుల కార్యక్రమం బుర్రకథ 7-15 గ్రామస్థుల కార్య క్రమం 7-30 సంగీతోత్సవం (మద్రాసునుండి రిలే) 8-30 ఢిల్లీనుండి రిలే 8-40 విరామ సంగీతం 8-55 నేటి సమీక్ష 9-15 లలిత సకగీతం: తోమ్మల శ్రీరామమూర్తి 9-30 ఢిల్లీనుండి రిలే 9-45 సంగీతోత్సవం (మద్రాసునుండి రిలే 11-00 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ. 6-45 మంగళగానం, 6-50 తుదిప్రాడల్‌గల్, 7-00 అరుల్‌వాక్కు మత్రగంథ పఠనం. 7-05 వాద్య సంగీతం, 7-10 నేటి కార్యక్రమ వివరణ, 7-15 శౌయిర్ కుప్పుగల్, 7-35 వి. గోవిందస్వామినాయకర్ వయోలిన్, 8-00 మధురగీతం, 8-15 ప్రాం. వా. 8-20 అయ్యలూల్ కృష్ణన్. 8-30 ప్రసార సమాప్తి.

మ. 12-30 కీర్తనమాల, 1-00 హిందూస్థానీ సంగీతం, 1-30 గానమంజరి; 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన, 2-00 త. వా. 2-10 వాద్య సంగీతము, 2-00 ఎ. ఆర్. కణ్ణన్, 3-00 కిన్నెరసాని సంగీత రూపకం, 4-00 ప్రసార సమాప్తి.

5-30 సంగీతోత్సవం, 6-00 విరామ సంగీతం, 6-05 ప్రాంతీయ శయిదిగల్, 6-20 గ్రామస్థులకు, 7-15 త. వా. 7-30 సంగీతోత్సవం, 8-40 విరామ సంగీతం, 9-00 సంగీతోత్సవం, 11-00 ప్రసార సమాప్తి.

మద్రాస (బి)

(211.3 60.98 మీ.)

ఉ. 6-45 ఎ వరె 7-15 సంగీత మంజరి 7-30 ఎ వరె 8-15 ఎ వరె 9-15 ప్రసార సమాప్తి.

(211.3, 49.30 మీ.)

మ. 10-45 ఆటవిడుపు పిల్లల కార్యక్రమము 11-30 కళారంగము మలయాళమున కార్యక్రమము 12-00 హామాశె కన్నడ కదంబ కార్య క్రమము 12-30 సూర్యకాంతి 1-00 వాద్యగోష్ఠి 1-40 గీరమంజరి 2-00 మధురగీతం 2-10 పిసామల్ 8-00 తిరుచ్చిసలె 4-00 ప్రసార సమాప్తి.

(211.3 60.98 మీ.)

సా. 5-30 క్రిస్మస్ పాటలు 6-05 ఎ వరె 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ 6-35 రూపకం 6-50 కదంబం 7-15 క్లారినెట్ విలయవిద్వాంసుడు 7-30 ఎ వరె 8-00 కొట్టుమురసి తమిళము రూపకము 8-15 సంగీతోత్సవం 8-55 టూపీస్ ఫారిన్ డే 9-15 అంగ్లంరూపకములు.9-30 ఫ్రెంచ్ సమీక్ష: జి. ఆర్. క్రెగ్‌లీ 9-45 మేల్ లవ్ మెంబర్ 10-00 క్రిస్మస్ సంగీతం 10-50 ప్రసార సమాప్తి.

ఆంధ్ర అడ్వర్టయిజింగ్ ఏజన్సీల సంఘం

నూతన కార్యనిర్వాహకులు

బొంబాయి, డిసెం 21: ఈ నెల 17 వ తేదీన బొంబాయిలో జరిగిన 17 వ వార్షిక సర్వసభ్య సమావేశములో కేరియన్ అడ్వర్టయిజింగ్‌సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్(కలకత్తా) మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎస్. ఎస్. బనర్జీ అధ్యక్షులుగా ఎన్నికైనారు.

ఈ క్రిందివారు నూతన కార్యవర్గముగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షులు శ్రీ హరీష్ సి. జైన్ (నేషనల్ అడ్వర్టయిజింగ్ సర్వీసు ప్రయివేటు లిమిటెడ్ బొంబాయి) సభ్యులు శ్రీయుతులు అల్. అహమ్మద్ (లింటాస్ లిమిటెడ్), బొంబాయి) కె. జి. లక్ష్మీనారాయణ్ ((క్రయిటీరియన్ సర్వీసెస్ మద్రాస్, ఎస్. ఆర్. సుప్తా (న్యూఢిల్లీ) అడ్వర్టయిజింగ్ ప్రయివేటు లిమిటెడ్ (న్యూఢిల్లీ) టి. ఎస్. రామన్ (బి. దత్తారాం అండ్ కంపెనీ బొంబాయి) జె. మైండియా (గ్రిన్ అడ్వర్టయిజింగ్ సర్వీసు ఏజంట్సు బొంబాయి) జె. జి. బోస్ (ఇండియన్ సర్వీసెస్ బ్యూరో కలకత్తా) జె. ప్రసాద్ (సెంట్రల్ సర్వీసెస్ సర్వీసు, కలకత్తా).

ఒక కాన్పున ముగ్గురు బిడ్డలు

మధుర. డిసెంబర్ 20: క్రితం అదివారంనాడు శక్కిడి మున్సిపల్ దాన్పుల ఆస్పత్రిలో సేవానుగంధి అను స్త్రీ ముగ్గురు మగ బిడ్డలను ప్రసవించింది. ఆమె వయస్సు 41 సంవత్సరాలు. ముగ్గురూ క్షేమంగా ఆరోగ్యంగా ఉన్నారు.

సుగంధికి ఇప్పటు మొత్తం 10 మంది సంతానం.

మార్కెట్‌ధరలు

హైదరాబాద్

హైదరాబాద్, డిసెం 21

శ్రీ కొత్వాలు సీఆయ్‌రెడ్డి ఉప్మాన్ హైదరాబాదు

1. సన్నబియ్యం	60
2. దొడ్డబియ్యం	44
3. అమ్మిబియ్యం	54
4. మంచిరు 19 బియ్యం	46.50
5. నూకబియ్యం	42.
6. నెం. 24 బియ్యం	65
7. ఎస్. కె. కే.బియ్యం	62.
8. జుబుబ బియ్యం	49 5
9. కె. 12 బియ్యం	62.6
10. ఢిల్లీ భోగాలు బియ్యం	58.0
11. తెల్ల బొప్పాలు	53.50/5
12. దాళ్ళి బొప్పాలు	46/48.5
13. పల్ల బొప్పాలు	35/37.0
14. పప్పు	144/162
15. కందులు	55/57
16. ఎర్ర కందులు	52/54
17. పెసలు	46/49.00
18. మినుములు	60/68.50
19. అలసలు	
20. శనగలు	49 50
21. ఉలవలు	37 39.00
22. బొబ్బెలు	60 66.00
23. మిరప	165/265
24. పసుపు	65/110
25. ఉల్లిగడ్డ	14/24
26. గోధుమలు	60/75
27. ఎర్ర గోధుమలు	
28. ఒక్క గోధుమలు	
29. కుసుమలు	56
30. నువ్వులు	
31. ఇలాతి పప్పులు	70
32. ఇలాతి నువ్వులు	93
33. అముదాలు	62
34. వత్తి గింజలు	38
35. సూనె	6.25
36. పెద్ద కందినువ్వులు	6/7
37. చిన్న కందినువ్వులు	66
38. పెసరనువ్వులు	84
39. శనగ నువ్వులు	6
40. ఏర్ర శనగ నువ్వులు	
41. మినినువ్వులు	
42. లంక నువ్వులు	
43. ధనియాలు	
44. ఇలాతికాయలు	

బంగారు వెండి

హైదరాబాదు, డిసెం 21. శ్రీ రామవులుగారి, వంద్రదత్త వర్తకులు, సిద్ధియాంజనీ బాబు, ఫోన్ నంబరు 4890.

1. బంగారం (10 గ్రాములు)	
2. అశోకవీపులు (10 గ్రాములు)	
3. [illegible]	
4. వెండి 100 [illegible]	
5. వెండి చిల్లర తులం (10 గ్రాములు)	

మద్రాసు

మద్రాసు, డిశంబర్ 21:

పసిడి (8 గ్రాములు)	రు. 90.00
మైసూరు బంగారం (10 గ్రాములు)	రు. 115.50
సూపర్ బంగారం (10 గ్రాములు)	రు. 114.00
వెండి దిమ్మెలు రెడి (1 కిలో గ్రాం)	రు. 213.00

వలాంగ్‌నుంచి చైనా సేనల ఉపసంహారం

దరాంగ్‌జాంగ్‌నుంచి కూడా ఖాళీ

తేజ్‌పూర్, డిసెంబర్ 20:

ఈశాన్యసరిహద్దుప్రాంతపు (నీఫా) లోహిత్ డివిజన్‌లోని వలాంగ్‌నుంచి చైనీయులు తరలిపోయారు; భారత పౌర పరిపాలనాధికారులు త్వరలో అప్పటికు వయినమౌతున్నట్లు ఇక్కడి "నీఫా" అధికారవర్గాలు తెలియజేసినవి.

మంచూరియానుంచికూడా శత్రువులు ఉపసంహరించుకొన్నారు. సియాంగ్ డివిజన్‌లోని మెక్‌మాహాన్ శ్రేణినుంచి కాలినడకన అరుణాచల్ ప్రదేశం చేరుకొనేందుకు షుమారు ఆరు రోజులు పట్టుతుంది.

సియాన్‌లో లిమెకింగ్‌కు ఉత్తరంగాకల ట్సాంగ్‌లో ఒక కావలాకేంద్రాన్ని చైనీయులు దాటివెళ్ళారు.

మెక్‌మాహాన్‌శ్రేణినుంచి అరుణాచల్ ప్రదేశం చేరుకొనేందుకు షుమారు రెండు రోజులు పట్టుతుంది. శత్రువులు ఆ కేంద్రాన్ని పూర్తిగా వదలి వెళ్ళారో లేదో తెలియలేదు.

కామెంగ్ డివిజన్‌లోని దిరాంగ్‌నుంచి 21 వ తేదీ శుక్రవారంనాడు చైనీయులు ఉపసంహరిస్తున్నట్లు "నీఫా కమీషనర్" శ్రీ పి. ఎన్. లూథ్రా తెలియజేశారు.

చైనీయులు ఇప్పటికీ బోమ్డిలాకు ఉత్తరాన ఐదారుమైళ్ళదూరంలో వున్నారట. బోమ్డిలాచుట్టూ చైనీయులు ఇంకా మకాం చేసికూడా తరలిపోయినట్టు, బైటికి చెబుతున్నారన్నారు.

"నీఫా"లోనిమధ్య, పశ్చిమ విభాగాలలో సైనికులు ఖాళీచేసి పోయిన ప్రాంతాలలో పౌరపరిపాలన పునరుద్ధరణకు శ్రీ లూథ్రా ఆలాంగ్‌కు విమానంలో వెళ్ళనున్నారు.

కామెంగ్ డివిజన్‌లో ఇతరప్రాంతాలకు కూడా పౌరపరిపాలన విస్తరించబడుతుంది.

యుద్ధవిరమణ రహస్యం

నవంబర్ 21 వ తేదీన చైనీయులు పోరు విరమించడం బైటప్రపంచానికి ఆశ్చర్యం కలిగించినప్పటికీ అక్టోబర్ 20 వ తేదీన ధోలా కేంద్రంపై పెద్దపెట్టున దాడిజరిపినప్పుడే విరమణవిషయమై నిర్ణయించుకొన్నట్లు తుక్కడకు వార్తలు అందినవి.

సీతాయాటిపోవడానికిముత్సాహంతో లాపై దాడి సమయంలోనే, లేదా అంతకుముందే ప్రారంభ మైనట్లు ఊహిస్తున్నారు.

నీఫా మొత్తాన్ని ఆక్రమించుకోవాలని చైనీయులు మొదట లక్ష్యించారని, భారతసైనికుల వీరోచిత ప్రతిఘటనవల్ల లక్ష్యం నెరవేరక ముందే పోరు విరమించవలసి వచ్చిందనీ అంటున్నారు.

[illegible] పరిస్థితిలో మార్పులేదని విదేశాంగ [illegible] అధికారవర్గాలు కొన్ని [illegible] దరాంగ్ జాంగ్‌ను విన్నవేరవలసి వస్తుంది. అచ్చట చైనీయులు శాశ్వతీయులకు కావలసిన సామాగ్రి అందజేయవలసి వున్నది. ఆయుధాలు, మందుగుండు, శకటాలు, దుస్తులు వగైరా ఇచ్చి వెయ్యవలసివున్నది. వాటివి యిచ్చినట్లు ధృవమైనవార్త అందలేదు.

క్షతగాత్రులకై అన్వేషణ

కారడవిలోని అనేక మార్గాలగుండా క్షతగాత్రులైన అస్వస్థులైన భారత సైనికులు వస్త్రాలకు నడవనిమ్మన్నారని, అట్టివారి జాడ తెలుసుకొని సకలసహాయం చేసేందుకై నీఫా అధికారులు అన్వేషణబృందాలను పంపి తగుచర్యలు తీసుకుంటున్నారని నీఫా కమిషనర్ శ్రీ పి. ఎన్. లూథ్రా బోమ్డిలానుంచి తేజ్‌పూర్‌కు తిరిగిరాగానే విలేఖరులతో ముచ్చటిస్తూ పేర్కొన్నారు. బోమ్డిలాలో డిసెంబరు 17 వ తేదీన పౌరపరిపాలన పునరుద్ధరించబడింది. బోమ్డిలాను చైనీయులు ఆక్రమించుకొన్నందువల్ల జరిగిన నష్టం అపారమన్నారు.

చైనీయుల లూటీ

సంక్షేమ కార్యాలయాల కుద్దేశించిన భవనాలలో చైనీయులు ఏ వస్తువూ మిగల్చలేదన్నారు.

బోమ్డిలాలో అప్పటికే చైనీయులు లూటీ జరిపారన్నారు. అప్పటి, తంతి తపాలాఫీసు తిరిగి తెరుస్తున్నవని చెప్పారు. అచ్చట ఉప్పుకొరత స్వల్పంగా వున్నదన్నారు.

ప్రజలు ఇళ్ళవద్దకే తిరిగి వస్తున్నారన్నారు. మార్కెట్లలోకూడా సందడి కన్పిస్తున్నది.

పండులు భక్షించిన చైనీయులు

బోమ్డిలాకు ఆరుమైళ్ళ దూరంలోవున్న సాలారి క్షేత్రంలోని పండులు, మేకలు, గొర్రెలు, కోళ్ళువగైరా అన్నింటిని ఒక్కటైనా మిగల్చకుండా చైనీయులు భక్షించినట్లు శ్రీ లూథ్రా తెలియజేశారు. పశువులను, పక్షులను బలవంతంగా తీసుకొని పోయినట్లు క్షేత్రం కాపలాదారు అన్నారు,

చైనీయులు ఆక్రమించుకొన్న ప్రాంతాల నుంచి వెళ్ళిపోతున్న ఒక కుటుంబాన్ని వారు నిలువునా కాల్చి చంపేశారు.

ఒక ప్రశ్నకు శ్రీ లూథ్రా సమాధానం చెబుతూ క్రితం సంవత్సరం డిసెంబర్‌లో సియాంగ్ డివిజన్‌లోని పాసిఘాట్‌లో మొట్టమొదటిసారి జాతీయ విద్యార్థి సైనిక దళానికి ప్రారంభోత్సవం జరిగిందన్నారు. 'నీఫా'ను ఒంటరి ప్రదేశంచేసే ఉద్దేశంలేదని వివరించారు.

క్రిందటి జనవరిలో తేజూలో మరొక కేంద్రం నెలకొల్పినారన్నారు.

యుగోస్లావియా ఉపాధ్యక్షుడు ఎడ్వర్డ్ కార్డెల్జ్ ఈ నెల 19 వ తేదీన రాష్ట్రపతిభవనంలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకున్నారు.

"విభేదాలు విస్మరించి దేశ రక్షణకు దీక్ష వహించాలి"

గవర్నర్ శ్రీ నగేష్ ఉద్బోధ: కర్నూలులో రక్షణనిధికి రు 76 వేలకుపైగా వసూలు

కర్నూలు, డిసెంబరు 20:

రాజకీయ సంబంధమైనవాటితోసహా విభేదాలన్నిటిని విస్మరించి దేశరక్షణకు ప్రతివారు సంపూర్ణ సహకార మివ్వాలి. ఏకోన్ముఖంగా ప్రజలంతా రక్షణకృషికి దీక్ష వహించాలి. అని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ నగేష్ నిన్న యిక్కడ ఉద్బోధించారు.

జిల్లాపరిషత్ సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ, రక్షణ కృషికి ప్రతి పౌరుడు ధన కనక రూపేణా సహకరించాలన్నారు. జిల్లా పరిషత్ తరఫున పరిషత్ అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి గవర్నర్‌కు స్వాగత పత్రాన్ని, రక్షణ నిధికిగాను రు 75 వేలు సమర్పించారు. జిల్లాపరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ బి. ఎస్. రామకృష్ణారెడ్డి వందనసమర్పణ చేశారు. వైద్యకళాశాల విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ, వైద్యకళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు దేశరక్షణ సిద్ధాంతాలను గవర్నర్ ఉద్బోధించారు. వైద్యకళాశాల సిబ్బంది తమ ఒకరోజు వేతనాన్ని, ఉస్మానియా కళాశాల విద్యార్థులు రు 1000 లు రక్షణ నిధికిగాను గవర్నర్‌కు సమర్పించారు. గవర్నర్ శ్రీ నగేష్ వెంట జిల్లాకలెక్టరు శ్రీ గురుదాస్ ఉన్నారు.

అనంతపురం జిల్లాలో గవర్నర్ పర్యటన

అనంతపురం: డిశంబరు 21:—

గవర్నర్ శ్రీ నగేష్ అనంతపురంజిల్లాలో రేపటినుండి పర్యటనను ప్రారంభిస్తారు. రేపు అనంతపురంను, 23 వ తేదీ కూడేలు సమీపిని ఆయిల్ టెక్నాలజి ఇన్‌స్టిట్యూట్‌ను సందర్శించి సాయంత్రం హిందూపూర్ వెళతారు. 24 వ తేదీన పెనుకొండ, ధర్మవరం లనుచూచి అనంతపురంకు తిరిగి వస్తారు. సాయంత్రం పెనకచర్ల ప్రాజెక్టునుచూచి గుంతకల్లుమీదుగా హైదరాబాద్ వెడుతారు.

ఈ సందర్భంగా రక్షణనిధికిగాను గవర్నర్‌కు సమర్పించుటకు రు 2 లక్షలు, 1000 గ్రాముల బంగారం సేకరించుటకు జిల్లా రక్షణసంఘం తీర్మానించి వున్నది. 15 లక్షలు జనాభాగల ఈ జిల్లాలో రక్షణనిధికి రు 30 లక్షలు వసూలు చేయాలని నిర్ణయించి వున్నారు. (స్వ. వి.)

విద్యుచ్ఛక్తి సంపదసర్వే: ఉన్నతస్థాయిసంఘంఏర్పాటు

కేంద్రప్రభుత్వ నిర్ణయం: నల్గురు విదేశీ నిపుణులకు గూడా స్థానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) న్యూఢిల్లీ, డిసెంబరు 21:

విద్యుచ్ఛక్తిని పూర్తిగా వినియోగించుకునే నిమిత్తం అది దేశంలో ఎంత ఉత్పత్తికాగలదో అవకాశాలు పరిశీలించేందుకు నలుగురు విదేశీనిపుణులు సహా ఒక ఉన్నతస్థాయి సంఘం ఏర్పరచాలని భారతప్రభుత్వం నిశ్చయించింది. వీరు పదిహేనేళ్ల పథకం ఒకటి రూపొందిస్తారు.

జల, బొగ్గు, చమురు, గ్యాస్, పంపదల వివరాలను ఈ సంఘం సేకరిస్తుంది. మామూలు విద్యుదుత్పన్నక కేంద్రాలు, అణుశక్తితో విద్యుత్తును ఉత్పత్తిచేసే కేంద్రాలు గురించిన భోగట్టాను, వాడకంలో పొదుపు వగైరా అంశాలనుకూడా పరిశీలిస్తుంది. థర్మల్ జల విద్యుచ్ఛక్తి; అణుశక్తి, కేంద్రాల స్థాపనకు సంబంధించిన స్వల్పకాలిక—దీర్ఘకాలిక పథకాలను రూపొందిస్తుందని భావిస్తున్నారు.

రక్షణనిధి కేంద్ర ఖాతాకు 20 కోట్లు

న్యూఢిల్లీ; డిసెంబరు 19: జాతీయ రక్షణనిధి కేంద్ర ఖాతాకు నేటి సాయంత్రం నరకు వచ్చిన విరాళాల మొత్తం రు 20కోట్ల 53 లక్షలు. ఇందులో బ్రిటన్‌ఇచ్చిన రు 755 వేలు, ఇతరదేశాల రు 878 వేలు పేరివున్నవి, ఇవిగాక బంగారం, ఆభరణాలు రూపంలో 784696 గ్రా. అనగా 67298 తులాల నిలువకు అందాయి.

ఆస్ట్రేలియానుంచి పౌ. 2 దేల అల్మిక ఊలు వస్తున్నది. భారత సైనికులకు చలికాలపు దుస్తులు తయారుచేసేందుకు దీనిని ఉపయోగిస్తారు.

బరోడా సుపారాజా ఫతేసింగ్‌గాయిక్వాడ్ ప్రతివెల రు 10 వేలు ఇవ్వదలిచారు. ఇదివరకే 10 వేల పౌండ్ల స్టెర్లింగు నిధేతిద్రవ్యాన్ని ఇచ్చివేసి రూపాయలు పుచ్చుకున్నారు.

రష్యనకునెహ్రూనూతన వత్సర శుభాకాంక్షలు

మాస్కో, డిశంబరు 19: ప్రధాని శ్రీ నెహ్రూ 'టాస్' 'నోవాస్తి' ప్రతినిధులతో గోష్ఠినల్పారు.

రష్యన్లకు తమ నూతన సంవత్సర సందేశాన్ని అందజేయవలసిందిగా శ్రీ నెహ్రూ కోరరని 'టాస్' నేడు ప్రకటించింది.

రష్యాప్రజలకు నూతనవత్సర శుభాకాంక్షలను పంపుతూ శ్రీ నెహ్రూ రష్యా, భారత దేశాల మధ్యకల స్నేహ, సహకార సంబంధాలు ఇటీవలి సంవత్సరాలలో సన్నిహితమయ్యాయని ఇది రెండుదేశాల ప్రజలకేగాక అంతర్జాతీయ శాంతి సహకారాలను బలపరచటానికి తోడ్పడగలదని భావిస్తున్నామని తను సందేశంలో పేర్కొన్నారు.

వచ్చే ఏడాదిలో రష్యా నిరాయుధీకరణ, ప్రపంచశాంతి స్థాపన విషయాల్లో ముందంజ వేయగలదని నమ్ముతున్నామని శ్రీ నెహ్రూ తెల్పారు.

పోలిష్ విమానం దగ్ధం

వార్సా, డిశంబరు 19: పోలెండ్ ఎల్. ఓ. టి. కంపెనీకి చెందిన విస్కౌంట్ 804 విమానం నేటిరాత్రి వార్సాలో ప్రేలిపోవటంలో 28 మంది ప్రయాణీకులు, సిబ్బంది సభ్యులు 5 గురు మరణించారని పోలిష్ ఏ. ఏ. పి. వార్తా సంస్థ వెల్లడి చేసింది.

ఈ విమానం బ్రసెల్స్‌నుండి బెర్లిన్ మీదుగా ఇటటికి వస్తున్నది.

ప్రయాణీకుల్లో 4 గురు జర్మన్లుతప్ప మిగతా వారంతా పోలిష్‌వారేనని తెలుస్తున్నది.

కాంగోలో కటాంగా విలీనం సమస్య: అమెరికా పట్టుదల

ఎలిజబెత్‌విల్లి అఘాయిత్యాల తర్వాత స్టేట్ శాఖ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబర్ 21:

ఎలిజబెత్‌విల్లిలో దుండగీండ్రు అమెరికా దౌత్యకార్యాలయంపైన, అమెరికా జాతీయ పతాకంపైన జరిపిన అత్యాచారం మూలంగా కాంగో, కటాంగాల విలీనం విషయంలో తమ పట్టుదల మరింత దృఢతరమైందని అమెరికా విదేశాంగశాఖ వారు ప్రకటించారు.

"మేము సమితిని, కాంగో కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా బలపరుస్తాము," అని ఈశాఖ వారు ఈ సందర్భంలో విశదంచేశారు.

ఎలిజబెత్‌విల్లిలో దాదాపు 100 మంది విద్యార్థులు అమెరికా కాన్సులేటుమీద రాళ్లు విసిరి. కాన్సులేటు ఆవరణలోఒక భవనాన్ని తగలపెట్టారు.

ఈ కాన్సులేటు భవనం కటాంగా అధ్యక్షుడు శ్రీ షోంబే భవనానికి ప్రక్కనవుంది. ఈ విద్యార్థులు కాన్సులేట్ భవనం కిటికీలను నిరగ్గొట్టారు. కాన్సులేట్ తాలూకు రెండు కార్లను పాడుచేశారు.

విద్యార్థుల ఘాతుకాలను అరికట్టడానికి పోలీసులువచ్చేలోగా, జరగవలసిన అల్లరి అంతా జరిగిపోయింది.

ఇది అంతా జరగడానికి ముందుగా, అనగా నిన్న, శ్రీ షోంబే కోల్వే జీ అనే చోట మాట్లాడుతూ అమెరికాను, సమితిని గూడా నిందించారు. కాంగోలో చేరేదానికన్నా కటాంగా నంతా నాశనంచేస్తానని, భూవిధ్వంసన కార్యక్రమాన్ని అమలు జరుపుతానని అన్నారు.

కె. సి. కాల్వాక్రింద 2 వ పంటకు నీరు

నిర్ణీతంగా సరఫరా: మంత్రి శ్రీ ఎ. సి. వెల్లడి

కర్నూలు, డిశంబర్ 20: అధికాహారోత్పత్తిని సాధించేందుకుగాను కర్నూలు-కడప కాల్వక్రింద రెండవపంటకు నిర్ణీతంగా నీటిని సరఫరా చేసేందుకు చేసిన ప్రయత్నాలు సఫలమైనట్లు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డికి మొన్న యిక్కడ చెప్పారు.

శ్రీశైలం ప్రాజెక్టున్తన్తాన్ని చూచేందుకు వెళ్లుతున్న సందర్భంలో, స్థానికప్రభుత్వ అతిథిగృహంలో తనను కలుసుకున్న రాయబార వర్గంతో మంత్రి శ్రీ ఎ. సి. సై విధంగా చెప్పారు.

భారత ఆర్థిక అభివృద్ధి నిదర్శనం

భక్రా-నంగల్ ప్రాజెక్టు: శ్రీ కార్డెల్జ్ సందర్శనం

నంగల్, డిశంబర్ 20: భక్రా—నంగల్ ప్రాజెక్టు నేటి భారత్ అర్థికాభివృద్ధి గమనాన్ని హెచ్చించటానికి చేస్తున్నకృషికి ఉదాహరణ అని నేడు యుగోస్లావియా ఉపాధ్యక్షుడు శ్రీ ఎడ్వర్డ్ కార్డెల్జ్ వ్రాశంపించారు.

భక్రాడాంను నంగల్‌డాంను నయావంగల్ ఎరువుల ఫ్యాక్టరీని వారు సందర్శించారు.

వారివెంట కేంద్ర కార్మిక, ఉద్యోగశాఖల సహాయమంత్రి శ్రీ సి. అర్. పట్టాభిరామన్ ఉన్నారు.

భక్రాడాం వద్దలంవన్న వెలకొల్పబడిన ఎలక్ట్రిసిటీ పవర్‌స్టేషన్ వారిని విశేషంగా ఆకర్షించింది.

ప్రారంభంలో నంగల్‌డాం రైల్వే స్టేషనులో యుగోస్లావియా ఉపాధ్యక్షునికి భక్రాడాం జనరల్‌మేనేజరు. శ్రీ బి. అర్. పాల్టా, ఎరువుల ఫ్యాక్టరీ జనరల్‌మేనేజరు, ఎడిషనల్ డెప్యూటీ కమీషనరు, పోలీసు సూపరింటెండెంటు, సీనియర్ ఇంజనీర్లు స్వాగతమిచ్చారు.

సైఫుల్లాఖాన్, చీఫ్ ఇంజనీర్ శ్రీ జి. ఎ. పరసింహారావు తదితర అధికార అనధికార్లు ఘనస్వాగతమిచ్చారు. శ్రీ పైడి లక్ష్మయ్య గవర్నర్‌కు పూలమాల వేశారు.

సాయంత్రం గవర్నర్ శ్రీశైలం ప్రాజెక్టున్తలాన్ని సందర్శించారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జునుల ఆలయాలలో అర్చనలు జరిపించారు. దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో గవర్నర్‌ను సత్కరించారు. శ్రీశైల దేవాలయ పునరుద్ధరణకు రు 12 లక్షలు వసూలైందని, యిందులో రు 1 లక్ష 21 వేలు "ఆంధ్రపత్రిక" ద్వారా వసూలు చేయబడినదని గవర్నర్‌కు తెలియజేశారు. గవర్నర్ శ్రీ నగేష్, సాయంత్రం 'భక్త మల్లమ్మ' అనే నాటక ప్రదర్శనను ఒక గంటసేపు చూచారు.

శ్రీశైల సందర్శనం

పైడి లక్ష్మయ్య ప్రభృతుల ఘనస్వాగతం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

మార్కాపురం, డిశంబర్ 20:—ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ నగేష్ నేటి మధ్యాహ్నం శ్రీశైలానికి రాగానే, వారికి దేవాదాయ కమీషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య, కలెక్టరు శ్రీ గురుదాస్, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ అర్జబలము జాతీయరక్షణకు వినియోగిస్తామని ప్రతిజ్ఞ తీసుకోవలసిందిగా నామప్రజలకు విజ్ఞప్తిచేయనున్నారు.

కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి మాట్లాడుతూ సమాజవికాస విభాగము నిమిత్తము గత రెండేళ్ళలో కొనివున్న జీపులను ప్రభుత్వపరము చేయాలని రాష్ట్రప్రభుత్వాలనుకోరనున్నట్లు తెలియజేశారు.

సమావేశమునకు శ్రీ యం. భక్తవత్సం (మద్రాసు) శ్రీ రామకృష్ణహెగ్డే (మైసూర్) డా. మర్రి చెన్నారెడ్డి (ఆంధ్రప్రదేశ్) శ్రీ దామోదరమీనన్ (కేరళ) పుదుచ్చేరి కమిషనర్ శ్రీ ఎస్. కె. దత్తా, మద్రాసుప్రభుత్వ అడవుల అభివృద్ధి కమిషనర్ శ్రీ జి. వెంకటాచలపతి హాజరయ్యారు.

గ్రామాలలో స్వచ్ఛంద సేవాదళాల ఏర్పాటు

రిపబ్లిక్ దినోత్సవం మొదలు దక్షిణ రాష్ట్రాలలో అమలు

మద్రాస్, డిసెంబరు 20:

రిపబ్లిక్ దినోత్సవమునుండి గ్రామీణ స్వచ్ఛంద సేవాదళము, శ్రామిక బ్యాంకుల ఏర్పాటుద్వారా గ్రామీణ సాధన సంపత్తి సమీకరణకు భారతప్రభుత్వమువారి పథకమును అమలుజరుపుటకు దక్షిణాది రాష్ట్రాలు మద్రాస్, మైసూరు, ఆంధ్రప్రదేశ్, కేరళ నేడు అంగీకరించాయి.

ఈ పథకము వివరాలను కేంద్ర సమాజ వికాసమంత్రి శ్రీ ఎస్, కె. డే నేడు సచివాలయంలో జరిగిన సమావేశములో విశదపరచేశారు.

గ్రామ స్వచ్ఛంద సేవాదళము ప్రభుత్వ రక్షణవిధానమునకు అనుగుణముగా పుత్పత్తిని పెంపొందించుటకు) విద్యావ్యాప్తికి పని చేస్తుంది. శ్రామికబ్యాంకులు కనీసము ఒక లోజు ఉచితముగా శ్రామికులను సరఫరా చేస్తాయి. ఈ శ్రామికులను అభివృద్ధి కార్యక్రమాలకి వినియోగిస్తారు.

గ్రామాల్లో జాతీయ రక్షణ వాతావరణమును సృష్టించే నిమిత్తము రాష్ట్రప్రభుత్వాలు జిల్లా, గ్రామస్థాయిలో చర్చలుప్రారంభిస్తారని శ్రీ డే సమావేశానంతరము తెలియజేశారు.

రిపబ్లిక్ దినోత్సవమునాడు అంగబలము,

అనంతపూరు జిల్లా పరిషత్తు, అనంతపూరు

టెండరు నోటీసు

అనంతపూరు జిల్లా పరిషత్తు టెండరు రిజిష్టరు తీసుకొన్న టెండరుదారులు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అనంతపురము జిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారు తమ కార్యాలయమున నీలువేసిన టెండర్లను అందుకొని అదేదినము సాయంత్రము 4 గం॥ తెరవబడును.

పనిపేరు	ప్రథమ ధరావత్తు	అదనపు ధరావత్తు	పనిపూర్తి కావలసిన కాలము	కంట్రాక్టు పద్ధతి	టెండరు పెడ్యూళ్ళ ఖరీదు	సేల్సు టాక్సు
పార్వతిపల్లిపద్ద చిత్రావతి నదికి రోడ్‌పై కట్టుట	రూ. 3828	రూ. 3828	12నెలలు	లంపసమ్	రూ. పై. 25-50	రూ.గం. 0-52

టెండరు పెట్టదలచినవారు, పైపనికి సంబంధించిన టెండరు నోటీసు, పెడ్యూళ్ళు, స్పెసిఫికేషనుల సెట్టు ఖరీదు రూ. 25-50 "జిల్లా పరిషత్తు జనరల్ ఫండ్ అనంతపూరు" అనే ఖాతాకు జమకట్టిన చలానాతో దరఖాస్తు పంపిన లవి ఇవ్వబడును.

సేల్సుటాక్సు 0-52 న.పై.లు "XIIA సేల్సుటాక్సు" అనే ఖాతాకు అనంతపూరు జిల్లాలోని ప్రభుత్వ ఖజానాలు, సబ్ ట్రెజరీలయందు దేనిద్వారైన చెల్లించవలెను.

టెండర్లను డిపార్టుమెంటు ఇచ్చిన పత్రములలోనే దాఖలుచేయవలెను. పైన తెలిసిన ప్రథమ ధరావత్తు "జిల్లా పరిషత్తు జనరల్ ఫండ్ అనంతపూరు జిల్లా" అనే ఖాతాకు జమకట్టి పొందిన చలానా, టెండరు, షెడ్యూలునకు జతపర్చి పంపవలెను. టెండర్లను అంగీకరించే అధికార్లకు, యే కారణములను తెలుపకనే ఏ టెండరునుగాని లేక అన్ని టెండర్లను గాని నిరాకరించే అధికారము ఉన్నది.

షరా: (1) టెండరు డాకుమెంటు ప్రతులు 22-12-62 నుండి 21-1-63 వరకు కచ్చేరి పని దినములలో పనివేళలలో ఉ॥ 10-30 గంటలనుండి మ॥ 1-00 వరకున్నూ మ॥ 1-45 నుండి సా॥ 5 గం॥ వరకున్ను అమ్మబడును.

(2) టెండరు షెడ్యూళ్ళ ఖరీదు ట్రెజరీ చలాను రూపములోనే అంగీరింపబడును. సరదు మొత్తము అనంతపురము జిల్లాలోని గవర్నమెంటు ఖజానాలో మాత్రమే చెల్లించవలెను. రొఖం అంగీకరింపబడదు.

(నగరూరు రామనాథ్)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.
జిల్లాపరిషత్తు, అనంతపురము.

జిల్లాపరిషత్తు, అనంతపురము

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

టెండరు నోటీసు

ఈ దిగువ తెలిపిన పనులకు సీలువేయబడిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గారిచేత 10-1-63 వ తేదీ సా॥ 4 గంటలకు గాని అంతకుముందుగాగాని అందునట్లు పంప కోరబడుచున్నవి. ప్రతి టెండరుదారు ఆయాపనులకు ఎదురుగా తెలిపిన ఎర్నెస్టుసొమ్మును డిపాజిట్టు చేయవలెను. టెండరు డాకుమెంట్లకై సొమ్మును దేవస్థానపు సివిల్ ఇంజనీర్, తిరుపతివారికి ఆఫీసు పనిచేయు దినములలో టెండర్లు అందుకొనబడు ఆఖరు తేదీకి ముందు దినమువరకు చెల్లించి, ఉ॥ 10-30 నుండి సా॥ 5 గంటలలోగా పొందవచ్చును.

వరుస నెం.	పని పేరు	ఎస్టిమేటు పరిమాణం	టెండరులో పాటు చెల్లింపవలసిన ఎర్నెస్టు డిపాజిట్టు సొమ్ము	అగ్రిమెంటుకాలమందు చెల్లింపవలసిన డిపాజిట్టు సొమ్ము	అగ్రిమెంటుకాలములో అదనంగా చెల్లింపవలసిన ఎర్నెస్టు డిపాజిట్టు సొమ్ము	టెండరు షెడ్యూలు ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలము
			రు.	రు.	రు.	రు.	
1.	పనికి కావలసిన 10" సి.ఐ.బి.ఎస్.ఎస్. 'బి' తరగతి పైపులు మరియు పైపు స్పెషల్స్	2,500'	1,200	1,200	4,800	10/-	2 నెలలు
2.	డిపార్టుమెంటువారిచేత ఉచితముగా సరఫరాచేయబడు గొట్టాలు మరియు పైపు స్పెషల్స్‌ల విలువగాక 10" వ్యాసం సి.ఐ. పైపు మరియు పైపు స్పెషల్స్ వాల్వు షిట్ చేంబర్సు వగైరాలు అమర్చుటకు	2,500'	300	300	1,200	10/-	3 నెలలు
3.	10" వ్యాసం గల సి. ఐ. బి. ఎస్. ఎస్. 'బి' క్లాస్ పైపులు పైపు స్పెషల్సు సరఫరా మరియు వాల్వుషిట్స్ మరియు చేంబర్స్ వగైరాలు అమర్చుట	2,500'	1,500	1,500	6,000	10/-	3 నెలలు

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

ఆహారం

మన రక్షణకు జీవనాడి

నిరంతరాయమైన ఆహార పదార్థాల సరఫరా దేశరక్షణ కృషికి జీవనాడి వంటిది. ఆహార రంగములో విజయాన్ని సాధించడం ప్రతి భారతీయుని విధి; అధికముగా ఉత్పత్తి చేయడానికి తోడ్పడి, ఎక్కువగా పొదుపుచేసి, ఏ పదార్థమూ వృధాచేయకుండా జాగ్రత పడండి.,

- ఇంటిలో పొదుపు — తక్కువ సంఖ్యలో పదార్థాలను వడ్డించండి, వంట ఇంటిలో ఆహార పదార్థాలు వృధాకాకుండా చూడండి; ప్రతి గృహిణీ ఈ కృషికి తోడ్పడవచ్చును.
- వివాహాలలోనూ, విందులలోనూ సాంఘికమైన, మత సంబంధమైన ఆతంబరాలు లేకుండా చూడండి.
- తప్పనిసరి అయితేనే విందులకి పిలవండి. సాధారణమైన ఆహార పదార్థాలను వడ్డించండి.
- కూరగాయలు, పండ్లు, చేపలు, మాంసం, గ్రుడ్లు, పాలు - వీటితో మీ ఆహారాన్ని సమపాళ్ళలో తీసుకోండి. ముఖ్యంగా వరి, గోధుమ వంటి ఆహార ధాన్యాల వాడకం తగ్గించండి.

ఆహారాన్ని భద్రపరచి

భారతదేశ రక్షణ శక్తిని పరిరక్షించండి

ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ వారిచే జారీ చేయబడినది.

DA 62 627

ఆంధ్రప్రదేశ్ హైవేస్ డిపార్టుమెంటు

టెండరు నోటీసు నెం. 19 ది 9-12-62

ది 9-1-63 బుధవారం సాయంకాలము 3-30 గం॥ వరకు సూపరింటెండింగు ఇంజనీరు హైవేసు ఏలూరువారి ఆఫీసులో లూ దిగువ సుచింపబడిన పనులకు సీలువేసిన టెండర్లు తీసికొనబడును.లతోజు సాయంకాలమునే 3-45 గం॥లకు టెండర్లు తెరువబడును

టెండరు షెడ్యూల్సు ది 27-12-62 నుండి 8-1-63 వరకు ఆఫీసు పనిచేయు దినములలో లూ క్రింది సుచింపబడిన టెండరు ఖరీదు ఆయా డివిజను ఇంజనీర్ల వారి పేర III అడర్ రెమిటెన్సురు ట్రెజరీ చలానాకట్టి దరఖాస్తు పెట్టినవారలకు యివ్వబడును ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడదు. లప్‌సమ్ పద్ధతిమీద కాంట్రాక్టు నిర్ణయించబడును.

ఏటెండరైనను కారణము తెలుపకయే నిరాకరింపబడవచ్చును.

వ. నెం.	పని పేరు	ఇంజనీరు వారు	టెండరు షెడ్యూలు ఖరీదు	పనిపూర్తి చేయు కాలము	ప్రథమ ధరావతు సొమ్ము
			రు.		రు.
1.	పందిళ్ళపల్లినుంచి మోరుపల్లి (M 0/0 టు 4/7) వరకు రోడ్డుపేసి మెటలింగు చేయుట	ఒంగోలు	20.40	6 నెలలు	5000
2.	మద్రాసు కలకత్తా రోడ్డుకు (M283/0టు296/4 + 336) ఎదురొంటు ఫ్లడ్ రిహ్యాబిలిటేషన్ డేమేజస్ చేయుట	కృష్ణా	30.60	6 నెలలు	6600
3.	మద్రాసు కలకత్తా రోడ్డుకు (M275/0 టు 283/0) ఫ్లడ్‌డేమేజస్ రిపేర్లుచేయుట	విజయవాడ	15.30	6 నెలలు	1500

(సం) ఎ. ఆర్. సత్యనారాయణరావు,
సూపరింటెండింగు ఇంజనీరు హైవేసు, ఏలూరు.

గంటల పంచాంగం

శ్రీ శుభకృత్తు సం॥ మార్గశిర బ॥ ఏకాదశి శనివారం

1962 సం॥ డిసెంబరు 22 శనివారం ఈ ఏకాదశి రా. 12-40. స్వాతి రా. 2-24; శేషద్వయం రా. 7-48 కు. బ॥ ద్వాదశి డిసెంబరు 23 ఆదివారం ఉ॥ ద్వాదశి రా. 2-25; శతభిష రా. 4-34; పుష్యం ఉ॥ 8-30 ల 10-15 కు.



ఆంధ్రపత్రిక

ఒకులియివి యొసరించిన
పరవర యుత్రియుము తన మనంబున కను దా
పొరులకు నవి పేయుటనికి
నవాయణము పరమతర్కపథములు కెట్టన్.
(మహాభారతము)

టిటో : కార్డెల్జ్

యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో రష్యాలోను, ఉపాధ్యక్షుడు శ్రీ కార్డెల్జ్ భారత దేశంలోనూ ఇర్యటిస్తున్నారు. ఈ ఇద్దరి యాత్రలు వేరువేరు దిశలుగా సాగుతున్నా వాటిలక్ష్యం ఒక్కటే. అది చైనా రాక్షసత్వాన్ని హద్దుల్లో పెట్టడానికి తగిన ప్రయత్నం చేయడం. ఇందులో మార్షల్ టిటో సఫలులైనారనే చెప్పాలి; రష్యా సార్లమెంటులో శ్రీక్రుశ్చేవ్ ప్రసంగం, మార్షల్ టిటో ప్రసంగం ఇందుకు ఉదాహరణలు.

ఇప్పుడు శ్రీ కార్డెల్జ్ జరుపుతున్న భారతయాత్ర కూడా సఫలం అవుతుందనడానికి అనుమానం లేదు. ఆసియా రాజ్యాలు కొన్నింటిలో చైనా అంటే భయం తప్ప ప్రేమ ఎవ్వరికీ లేదు; ఇప్పుడు ఈయన యాత్ర ఆ భయాన్ని కూడా తీర్చడానికి తప్పక పనికి వస్తుంది.

ఇందుకుకారణం లేకపోలేదు. ఇప్పుడు భారతదేశంపై చైనా సాగిస్తున్న దండయాత్రవంటి దండయాత్రనే—ఆ యుధాలు, సైన్యాలు ఉపయోగించలేదు గాని—రష్యాకూడా యుగోస్లావియామీద సాగించివుంది. ఆ దండయాత్రను తట్టుకోడానికి యుగోస్లావియా ప్రదర్శించిన ధైర్య సాహసాలు ప్రపంచం ప్రశంసలను పొందాయి. రష్యా అప్పుడు ఆర్థిక సంబంధమైన, తదితరవిధమైన సహాయం ఆపివేయగా యుగోస్లావియా నిర్భయంగా పాశ్చాత్య రాజ్యాల సహాయాన్ని అర్థించింది; సంపాదించింది. ఇప్పుడు భారత్‌పై చైనా సాగిస్తున్న దండయాత్ర అప్పుడు స్టాలిన్ యుగోస్లావియా మీద సాగించిన దండయాత్రకన్నా మరో పదిరెట్లు ఎక్కువ అయినదీ, ప్రత్యక్షంగా సైనిక బలంతో సాగించినదీ అవడంచేత, భారతదేశం పాశ్చాత్య రాజ్యాలను ఆయుధాల కోసం అర్థించింది; వాటిని పొందింది. స్టాలిన్ గనుక యుగోస్లావియాపై సైనిక దండయాత్రకు దిగివుంటే, యుగోస్లావియా కూడా ఇట్లాగే చేసివుండేది. అందువల్ల భారతదేశానికి సంభవించిన కష్టం ఎట్టిదో, ఎటువంటి ఘోర దురాక్రమణ భారతదేశం ఎదుర్కొంటున్నదో యుగోస్లావియా మాకన్నా చక్కగా గ్రహించింది. కమ్యూనిస్టు రాజ్యాలలో మరొకటి వుండేది. అందుకనే భారతదేశంపై చైనా అనాగరిక ప్రచారం ఏవిధంగా సాగుతున్నదీ, ఆ ప్రచారం ఎంతగా విరుగుడు అవుతుందీ అదివరకు కూడా అదేవిధంగా సాగుతూ వున్నది. అందువల్లకూడా యుగోస్లావియాకు భారత విధానం అర్థమైనట్లు ఇతర దేశాలకి అర్థంకాదనే చెప్పవచ్చు.

అందుచేత ఈ పరిస్థితిలో కార్డెల్జ్ యాత్ర యొక్క అర్థాన్ని గ్రహించనిదీ అది ఎందుకు జరుగుతున్నదీ వ్యక్తం అవుతుంది. చైనా అంటే ఇంకా ఏ కొంతో సద్భావం కలిగిన ఆసియా రాజ్యాలు వున్నా కార్డెల్జ్ యాత్ర వారికి కనువిప్పు అయితీరుతుంది. అంతేకాక భారతదేశం పాశ్చాత్య సైనిక సహాయాన్ని పొందడంలో ఉన్న అర్థాన్ని గ్రహించలేనివారికి కూడా ఒక గుణపాఠంగా పరిణమిస్తుంది. భారతదేశం ఈ సహాయాన్ని పొందడాన్ని ఇంతవరకు యుగోస్లావియా విమర్శించలేదు. విమర్శించక పోవడంలో దాని ఉద్దేశం ఏమిటో వ్యక్తం అవుతూనే వున్నది.

ఆ ఉద్దేశం ఇదే! చైనా సామ్రాజ్య వాదాన్ని, విస్తరణతత్వాన్ని హద్దుల్లో పెట్టడమే; అందుకోసం భారతదేశం ఏమి చేసినా యుగోస్లావియా హర్షిస్తుంది.

27 న పెకింగ్‌కు నెరూహో ప్రయాణం

ఇతర కొలంబోరాజ్యాల ప్రతినిధులుగూడా పోవచ్చు

కొలంబో, డిసెంబరు 20: కొలంబోలో జరిగిన ఆరు రాజ్యాల సమావేశం ప్రతిపాదనను చైనాప్రధాని శ్రీ చౌ ఎన్ లైకి అందజేసేందుకు సింహళప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే ఈ 27 న తేదీన పెకింగ్‌కు బయలుదేరి వెడుతున్నారని ఈమేర విశ్వసనీయంగా తెలిసింది.

శ్రీమతి బండారనాయకే వెంట అసిస్టెంట్ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఫిలిప్ జి. టి. యుస్ బండారనాయకే ఉంటారు. జనవరి 10 న తేదీన వారు న్యూఢిల్లీ వస్తారు.

కొలంబో సమావేశంలో పాల్గొన్న ఇతర రాజ్యాల ప్రతినిధులు కూడా శ్రీమతి బండారనాయకే తోపాటు పెకింగ్, న్యూఢిల్లీ సగలకువెళ్ళే అవకాశం లేకపోలేదు.

ఆరురాజ్యాల సమావేశం చేసిన రహస్యప్రతిపాదనను ప్రత్యేకదూత శ్రీ జి. ఎస్. పెయిరిస్ ద్వారా ఇది వరకే భారత ప్రధాని శ్రీ నెహ్రూకు అందజేశారు. శ్రీ పెయిరిస్ తన చైనాప్రధాని శ్రీ చౌ ఎన్ లైని కలుసుకుని ఆ ప్రతిపాదనను అందజేస్తారు.

నిర్బంధంలోవున్న చైనా దేశస్థులు

సౌకర్యాలపై విదేశాంగ శాఖ అధికారి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 20: రాజస్థాన్‌లోని డియోలి శిబిరంలో నిర్బంధించబడివున్న చైనీయుల జీవన పరిస్థితులను వివరిస్తూ విదేశాంగశాఖ ప్రతినిధి ఇలా తెలియజేశారు:

"వారిలో ప్రతి ఒక్కరికీ రోజుకు 15 ఔన్సుల బియ్యం, 6 ఔన్సుల కూరగాయలు, 6 ఔన్సుల మాంసం, 4 ఔన్సుల గోధుమ, 2 ఔన్సుల ఉల్లిపాయలు, 2 ఔన్సుల పప్పు, అరఔన్సు చక్కెర, అరఔన్సు టీ, ఒకఔన్సు పాలు, రుచ్చాలికి ఔన్సు వంటనూనె, ఇస్తున్నాం. అదిగాక నెలకు రు. 5 జీవన భృతి మంజూరు చేశాం. పిల్లలకు రోజుకు అర్ధ రేటరు పాలు ఇస్తున్నాం. వస్త్రాలు, దుప్పట్లు కూడా లభిస్తున్నాయి. ఒక లేడీ డాక్టరుగల ఆస్పత్రికూడా వున్నది."

పెకింగ్‌నుంచి 2 వేల పార్సిళ్ళు, బట్టలు సంపేటి, నేటి ఉదయం న్యూఢిల్లీకి బయలుదేరాయి. స్త్రీలు, పురుషులు, బాలురు, బాలికలు, వీరందరికీ సరిపోయే రకరకాల ఆహారం, సిగరెట్లు, మందులు, బట్టలు, చెప్పులు, ఈ బంగీలో వున్నాయి. వీటిని పంపిస్తున్నట్లు భారత రెడ్‌క్రాస్ సంస్థకు కబురు అందింది. వీటి పంపిణీ సమాచారం తెలియమని కోరింది.

భారత సైనికులుఖైదుచేసిన రేషన్లను రక్షణ మంత్రి శ్రీ చవన్ సైనిక వ్యవహారాల సంఘం సభ్యులనేడుమారారు. రంగంలో పరాజితులకి, ఖైదుచేయబడ్డవారికి, ఎర్రయినపర్వత ప్రాంతాలలో మరాంచేసేవారికి అవసరమయ్యే రకరాల పదార్థాలు, వస్త్రాలు ఇందులో వున్నాయి. రవాణా, నిల్వసౌకర్యాలలో కలిగిన అసుభం దృష్ట్యా వీటిని కనిష్ఠాయికి తగ్గించారు.

గాంగ్‌టోక్, డిశం 19: సిక్కిం, భూటాన్‌లో భారత రాయబారిగా పనిచేస్తున్న శ్రీ ఎ. జి. మంకీతింగ్, భూటాన్ ప్రధాని శ్రీ జిగ్మీదోర్జీ కలుసుకునేందుకు ఈనెల 24 తారీఖున బయలుదేరి వెళ్ళారు.

ఆపదలో ఆదుకొన్న ఘనత పోగొట్టుకోరాదు

కాశ్మీర్‌పై పాశ్చాత్యులకు జిన్నీ సలహా

న్యూఢిల్లీ, డిసెంబర్ 19: కాశ్మీర్ సమస్య విషయంలో భారత్‌పై బ్రిటన్‌కాని, అమెరికా కాని ఒత్తిడి తెచ్చినట్లయితే అవల్పసయంలో భారత్‌ను ఆదుకొన్నామన్న ఘనత పాకిస్థాన్‌కు దక్కదని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాంమహమ్మద్ నేడిక్కడ హెచ్చరించారు.

యువజన కాంగ్రెస్ ఇక్కడ నిర్వహించిన పెద్ద బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ రావల్పిండిలో భారత్ - పాకిస్థాన్ చర్చలు జరిపించాలని తా నాశిస్తున్నానని, అయితే భారత్ పాకిస్థాన్‌కు కాశ్మీర్ కట్టబెట్టుతుందనుకోవడము అవివేకమే కాగలదని ఆయన అన్నారు.

చైనా దురాక్రమణే సందుకదా అని కాశ్మీర్‌పై భారత్ రాజీ రాకపోతే చిక్కులు తప్పవని పాకిస్థాన్ బెదిరిస్తున్నదంటూ ఇది రావల్పిండి మహాసభకు పిస్తాలు తీసుకుపోతున్నట్లున్నదని వ్యాఖ్యానించారు.

శ్రీ బక్షిగులాంమహమ్మద్ తన ప్రసంగక్రమంలో ఇంకా క్రింది విధంగా పేర్కొన్నారు:

చైనాపై యుద్ధంలో భారత్ గెలుపొందవలసిన అవసరం ఎంతైనా వుంది. అందుకు సన్నద్ధులు కావలసిందే కాని అందుకోసం స్వాతంత్ర్యాన్ని కొంత బలిపెట్టరాదు.

"ఒకచెంప చైనా నవాలను ఎదుర్కోవాలి. వేరొకచెంప మన స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవాలి. ఇన్నినంవత్సరాలూ ఏ కష్టాన్నయినకైతే పోరాడుతున్నామో వాటిని నిలుపుకోవాలి.

"ఏదో ఒకవిధంగా పాకిస్థాన్‌తో రాజీ పడాలనేవారు చైనాదాడితో బెదిరిపోయి వుండాలి; లేదా అన్యదేశీయుల ప్రయోజనం ఆశిస్తూ అయినా వుండాలి. వీరిని ఒక కంట కనిపెట్టి వుండడం అవసరం.

భారత్‌ను ఎదుర్కొంటున్న ప్రమాదాలను నిలవరించేందుకు కనీసం కోటిమంది సభ్యులతో వలంటీర్‌దళం అరునెలల్లో నిర్మించడంలవసరం.

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ మాట్లాడుతూ చిన్న చైనీయుల్ని భారతభూమినుంచి తరిమివేసేవరకు యుద్ధం కృషి మందగించరాదన్నారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ప్రసంగిస్తూ చైనా దురాక్రమణతో కానవచ్చిన లోపాలను సరిదిద్దుకోవాలన్నారు.

చైనా దురాక్రమణను కొందరు అడ్డుగా మానుకొని తన విధానాన్ని సామ్యవాదాన్ని కించపరచడానికి ప్రయత్నిస్తున్నారని శ్రీమతి ఇందిరాగాంధీ వాక్రుచ్చారు.

దేశరక్షణకై స్వర్ణ భారవోయడానికి పేదలు ముందుకురారా ధనికులు, యింకా తటపటాయించడాన్ని ఆమె ఖండించారు.

చైనాదాడిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సంసిద్ధమై వుండకేడని నేను నిందిస్తున్నప్పుడు పార్లమెంటులో రక్షణ వ్యయవృద్ధిని నిలోధించి వుండడం గమనార్హమన్నారు. కొద్దినెలల క్రితమే ఈ "మహాపాపులు" భారత్ తపంతతనుగా అయుధనిర్మాణ చేయాలని చెప్పివున్నారని వాక్రుచ్చారు కూడా.

నిస్సంగిత్వ నిర్మోహత్వాలు భారత విద్య విశిష్టలక్ష్యాలు

బొంబాయిలో రాష్ట్రపతి ప్రసంగం

బొంబాయి, డిసెంబరు 20:

భారతీయ విద్యప్రధానంగా బోధించే 'నిర్ద్వేషత్వం, నిర్మోహత్వం, నిశ్చలతత్వం' అనే మూడింటిని అనుసరించి ప్రజలు నడుచుకొంటే దేశం ఈనాడు ఎదుర్కొంటున్న సకల కష్టాల నుంచి చిక్కుచెదరకుండా బయటపడగలదని రాష్ట్రపతి రాధాకృష్ణన్ అన్నారు.

రాష్ట్రపతి ఈ సాయంకాలం ఇక్కడ డాక్టర్ కె. ఎం. మున్షీ స్థాపించిన భారతీయ విద్యాభవన్ రజతోత్సవాన్ని ప్రారంభించారు. ఈ ఉత్సవం 11 రోజులపాటు జరుగుతుంది. భవన్ సంస్థాపకులలో ఒకరూ, ఉత్సవ సంఘం అధ్యక్షుడూ అయిన డాక్టర్ రాజేంద్రప్రసాద్ అస్వస్థతవల్ల ఉత్సవానికి రాలేక సందేశం పంపారు. ప్రధాని నెహ్రూ కూడా శుభాకాంక్షలు పంపారు.

రాష్ట్రపతి తమ ఉపన్యాసంలో 'భారతీయ విద్య' అంటే ఏమిటో వివరించారు. విజ్ఞాన శాస్త్రాలు, భౌతికశాస్త్రము, గణితశాస్త్రము మొదలైనవి తీసుకొంటే వాటిలో భారతీయత అనేదేమీ వుండదు. అంటే మనదేశపు ప్రత్యేకతలు వాటిలో ఏమీ కనిపించవు. కాని 'భారతీయ విద్య'అనేది మానవజీవితి చరమసత్యాన్ని అవిష్కరించేందుకు ఉద్దేశించబడింది. సకల శాస్త్రాలు, సర్వవిజ్ఞానం ఆత్మజ్ఞానం కలిగించేందుకే ఉద్దేశించబడినాయి.

ఈ విద్యలో నిశ్చల తత్వం అనేది మానవుడు భయపడుకుండు కావటానికి ఉపకరిస్తుంది. అనిశ్చలతనం, శాంతిని, భయపడుకుండుక్తిని పొందలంటే మనం ఈ ప్రపంచానికి మూలం ఇంకేదోనని, కళ్ళవిడుట కనబడుతూ వుండేదే అంతా కాదని, దాని వాటున ఏదో ఉన్నదనీ దానిని తెలుసుకొనటమే మానవుడి కర్తవ్యమని మనం గ్రహించాలి.

నిర్మోహత్వం మనం మన కర్తవ్యాన్ని నిష్కామంగా నిర్వర్తించటానికి శక్తి నిస్తుంది. అదే మనదేశానికి విశ్వజనీన దృక్పథాన్నిఇచ్చింది. భారతీయ విజ్ఞానం, భారతీయ సంస్కృతి అనుభవమూ బోధలూ విశ్వజనీయము లైనప్పటికీ, పురుష ప్రయత్నంవల్లనే కార్యసిద్ధి అని తెలియజేస్తాయి.

అందువల్ల ప్రపంచవేదనలో మనమూ భాగం పంచుకోవాలి, ప్రపంచం కష్టసుఖాలన్నిటిలో మనకూ పంచుకుపుండాలి. దానినుంచి దూరం కాజాలము. ఈ ఆశయమే భారతీయ దృక్పథం విశాలం కావటానికి లోద్దడింది.

మూడవది నిర్ద్వేషం. అంటే అహింస. దానికి అర్థం ఒకరికి బాధ కలిగించరాదనిగానీ, లేక పిరికితనం వుండాలనిగాని కాదు. ఏదో [illegible] ప్రపంచ ప్రశాంతతకు, విశ్వశ్రేయస్సుకు ప్రయోజనకరంగా వుండేటట్లు ప్రవర్తించడమే మార్గమే.

భారతదేశం ఇన్ని శతాబ్దాలు మనుగలిగిందంటే సైనిక పటిమవల్ల కాదు. పారిశ్రామిక శక్తివల్లకాదు. వ్యాపారసాయక సంపన్నతవల్లకాదు. మన సంస్కృతికి ధృఢతార లైన కొద్దిమంది వ్యక్తులు ఈ సిద్ధాంతాలనన్నిటినీ అనుసరించటంవల్లనే' అని శ్రీ రాధాకృష్ణన్ అన్నారు.

ఆరంభంలో రాష్ట్రపతి ఈ భవనాన్ని స్థాపించి, పెంచి పోషించటంలో డాక్టర్ మున్షీ కృషిని ప్రశంసించారు. దేశానికి శ్రీ మున్షీ చేసిన సేవలూ ఇది అత్యంత ముఖ్యమైనదనీ, చిరస్మరణీయంగా వుండగలదనీ అయన అన్నారు.

డాక్టర్ మున్షీ రాష్ట్రపతికి స్వాగతం పలుకుతూ, ఈ విద్యాభవనం 'సత్యం, శివం, సుందరం, శ్రద్ధ' అనే ఆశయ చతుష్టయ పునాదిపైన నిలిచి వుందని అన్నారు.

బ్రిటన్‌కు డాంగే రాక

బ్రిటిష్ కమ్యూనిస్టు నాయకులతో చర్చలు

లండన్, డిసెంబరు 19: భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే నిన్నరాత్రి బ్రిటన్‌కు వచ్చారు. తమ సర్వటనకు కారణం ఏమిటో చెప్పడానికి అయన నిరాకరించారు.

అయితే ఆయన బ్రిటిష్ కమ్యూనిస్టు నాయకులతో సమాలోచనలు జరుపగలిగని తెలుస్తున్నది.

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం ఇటీవల రెండు తీర్మానాలను ఆమోదించింది. ఒకదానిలో భారత దేశంపట్ల పార్టీ భక్తిశ్రద్ధలను పునరుద్ఘాటిస్తూ, చైనా దురాక్రమణను ఖండించింది, పార్టీ సభ్యులను మూకఉమ్మడిగా అరెస్టుచేసినందుకు రెండవ తీర్మానంలో ప్రభుత్వానికి నిరసనతెలియజేసింది.

కమ్యూనిస్టుల విడుదల

రాష్ట్ర పార్టీ కార్యవర్గం విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 20: అరెస్టుచేసిన కమ్యూనిస్టులందరినీ వదలిపెట్టాలని, రక్షణ సంఘాలలో కమ్యూనిస్టులకు స్థానమివ్వాలని, రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరుతూ నేడు ఒక తీర్మానం చేసింది.

డిసెంబర్ 18 తో అంతమైన మూడు రోజుల సమావేశం అనంతరం ఈ అరెస్టుల వల్ల, రక్షణ సంఘాలలో ప్రాతినిధ్యం ఇవ్వకపోవడంవల్ల యుద్ధకృషి బలహీనమై పోతున్నదని కార్యవర్గం తమ తీర్మానంలో పేర్కొన్నది.

మంగుళూరు, డిసెంబరు 19: భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర మండలి సభ్యుడు శ్రీ బి. ఎ. కాలియన్నగు నిన్న సాయంత్రం ఇక్కడ దేశరక్షణ నిబంధనల క్రింద పోలీసులు అరెస్టుచేశారు.

సమిష్టి విపణితో ఆఫ్రికా రాజ్యాల కొత్త ఏర్పాట్లు

24 రాజ్యాల పథకం; ఐరోపా రాజ్యాలతో సమాన ప్రతిపత్తి

బ్రసెల్స్, డిసెంబరు 20: మెడగాస్కర్ మరో 18 ఆఫ్రికన్ రాజ్యాలను ఐరోపా విపణికి తుడిపెట్టే ఒక నూతన పథకం నేడిక్కడ సమావేశమయిన 24 రాజ్యాల ప్రతినిధులు రూపొందించారు. ఈ పథకాన్ని 24 రాజ్యాల పార్లమెంట్లు ఆమోదించాల్సి వుంటుంది. తరువాత సంతకాలు జరుగుతాయి.

బాగా పారిశ్రామికమైన పాశ్చాత్య ఐరోపా దేశాలకు— నూతన స్వతంత్ర ఆఫ్రికన్ రాజ్యాలకు మధ్య సంబంధాలలో ఈ ఏర్పాటు ఒక నూతన శకం ప్రారంభిస్తుంది. దీనివల్ల ఇక పాశ్చాత్యులిచ్చే సహాయాన్ని "కానుకగా" ఇవ్వడం అంటూ పరిగణించబోరు. పూర్తి సమానత పాటిస్తారు. ఈ పథక రచనకు ఏడాది పట్టింది.

ఒక కమిటీ, ఒక కార్యస్థానం, పార్లమెంటరీ యూరో—ఆఫ్రికన్ మహాసభ, మధ్యవర్తిత్వ న్యాయస్థానం, అన్నీ ఈ పథకం ప్రకారం ఏర్పాటుచేస్తారు.

నాసా, డిశం 20: బహామస్‌లో జరుగుతున్న కెనెడీ మాక్మిలన్ల సమావేశం మరో రోజుపాటు పొడిగింపబడినట్లు వైట్‌హౌస్ ప్రతినిధి శ్రీ శాలింగర్ ప్రకటించారు. శుక్రవారంనాడు తిరిగి ఇద్దరు నాయకుల సమావేశం జరుగుతుంది. ఆ తర్వాత సమిష్మి ప్రకటన వెలువడుతుంది.

భారత దేశంలోని చైనీయుల శ్రేయస్సు

కొమింగ్‌టాంగ్ చైనాకు భారత ప్రభుత్వం హామీ

తాయ్‌పెయ్, డిశంబరు 18: భారత దేశంలోని చైనీయుల శ్రేయస్సును భారత్ కాపాడుతుందని భారత ప్రభుత్వం కొమింగ్‌టాంగ్ చైనాకు హామీ నిచ్చిందని కొమింగ్‌టాంగ్‌చైనా విదేశీ వ్యవహారాలమంత్రి శ్రీ కహోహిషిన్ నేడు వెల్లడిచేశారు.

భారత్‌తో తాయ్‌పెయ్‌కు దౌత్య సంబంధాలు లేవు. మూడవపక్షం సహాయంద్వారా ఈ హామీ అందజేయబడిందని శ్రీ కహో పార్లమెంటులో వెల్లడి చేశారు. ఆదేశం బహుశా అమెరికా కావచ్చును.

భారత్, చైనా దేశాలమధ్య సంఘర్షణ జరిగినప్పుడు భారత్ నిర్బంధించిన సుమారు రెండువేలమంది చైనీయులను విడుదల చేయవలసిందిగా తాయ్‌పెయ్ ప్రభుత్వం కోరింది. దానిమీదట భారత ప్రభుత్వం ఈ హామీ నిచ్చింది.

కాశ్మీర్, సింధునదీ జలాల సమస్యలు

బ్రిటన్ ప్రధానికి పాకిస్థాన్ అధ్యక్షుని 'రహస్య' లేఖలు

లండన్, డిసెంబరు 20: పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ కాశ్మీర్, సింధునదీజలాల సమస్యలపై బ్రిటన్ ప్రధాని మాక్మిలన్‌కు రెండు 'వ్యక్తిగత' లేఖలు వ్రాసినట్లు తెలిసింది.

శ్రీ అయూబ్‌ఖాన్ ప్రత్యేకదూత జి. మయీనుద్దీన్ ఈ లేఖలతో గతరాత్రి ఇక్కడికి వచ్చారు. ఈ లేఖలను ఆయన ఉపప్రధాని ఆర్. ఎ. బట్లర్‌కు అందజేసి, నాటోలోని అంశాలను నాసావులో (శ్రీ కెనెడీతో సంప్రతింపులు జరుపుతూ) వున్న శ్రీ మాక్మిలన్‌కు తెలియజేయవలందిగా కోరుతారని తెలిసింది.

నాసావులో శ్రీ కెనెడీ, శ్రీ మాక్మిలన్ కడపటిరోజున చైనా భారతదేశం తగాదా గురించి చర్చించనున్నట్లు తెలిసింది.

శ్రీ అయూబ్‌ఖాన్ మరొకదూతద్వారా అమెరికా అధ్యక్షుడు కెనెడీకికూడా ఇటువంటి లేఖనే పంపుతున్నట్లు తెలిసింది.

"ప్లెబిసైట్"కై పాకిస్థాన్ పట్టు

రావల్పిండి సభపై ఊహాగానం

కరాచీ, డిసెంబర్, 19: వచ్చే బుధవారంనుంచి రావల్పిండిలో భారత, పాకిస్థాన్ మధ్య మంత్రుల స్థాయిలో జరుగగల సంప్రతింపులలో కాశ్మీర్‌లో నిష్పాక్షికమైన జనవాక్య సేకరణ (ప్లెబిసైట్) జరగాలని పాకిస్థాన్ కోరగలదని "డాన్" నేడు ప్రకటించింది.

ప్లెబిసైట్‌కంటె మేలైన పరిష్కారాన్ని భారత్ సూచించ గలిగితే దానిని పాక్ ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించగలదని పేర్కొన్నది కూడా.

భద్రతామండలి తీర్మానాలను అనుగుణంగా వ్యవహరించవలసిందని పాకిస్థాన్ ప్రతినిధివర్గం ఉద్దేశించబడింతట. కాశ్మీర్ వివాద పరిష్కారానికి "ప్లెబిసైట్"ను ముఖ్య షరతు ఆ తీర్మానాలు పేర్కొన్నట్లు "డాన్" విశదపరచింది.

చైనా దురాక్రమణ

—కొన్ని సంఘటనలు

చైనా పెద్దపెట్టున భారతదేశంపై దండయాత్ర జరపనంటానికి కారణం ఇప్పటికి 13 సంవత్సరాల నుండి ప్రస్తుత చైనా ప్రభుత్వం ప్రత్యక్షంగా దండయాత్ర జరపటంగానీ, లేదా ప్రత్యక్షంగా సహాయం చేస్తూ లుతరులను దండయాత్రకు ప్రోత్సహించటంగానీ చేస్తుండటమే.

కమ్యూనిస్టు చైనా ప్రభుత్వం 1949 అక్టోబరు 1 న అధికారంలోకి వచ్చింది. అదే సంవత్సరం డిసెంబరు మధ్యకాలానికి చైనా ప్రధాన భూభాగం ఆక్రమణ పూర్తయింది. తన దురాక్రమణ వాంఛలను అమలుపరచటానికి అవకాశాలకై వెంటనే చైనా వెతకారంభించింది. ఇండోచైనా తన సరిహద్దులలో ఉన్న రాజ్యం. అక్కడి అంతఃకలహం ఆ దేశంలో అగ్నిజ్వాలలను రేకెత్తించటానికి కొత్త చైనాకు అవకాశాన్ని సమకూర్చింది. ఉత్తర వియత్నామీలకు ఆయుధాలను, వాలంటీర్లను చైనా పంపింది. సంతృప్తితో పెకింగ్ ఆ యుద్ధాన్ని గమనించింది.

1950 లో చైనా కొరియా యుద్ధంలోకి ప్రవేశించింది. ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య జరుగుతున్న యుద్ధంలో పాల్గొనటానికి చైనా వేలాది సైనికులను పంపింది. ఆ యుద్ధం ధర్మాధర్మాలు ఏమైనప్పటికీ, చైనా యుద్ధకాంక్ష, తమ ప్రాభవాన్ని పెంచుకోవాలనే ఆ దేశ నాయకుల అధికారవాంఛ, ఇవే ఆ కొరియా యుద్ధంలోకి చైనా ప్రవేశించటానికి కారణమైనదని స్పష్టమైంది.

మరునటి సంవత్సరం చైనా తన దృక్పథాలను పశ్చిమ దిశకు ప్రసరింపజేసింది. టిబెట్టును చైనా ఆక్రమించుకోటానికి సవాలిస్తూ టిబెట్టు ప్రభుత్వం ఒక బృందంలో సంలకం పెట్టక తప్పిందికాదు. టిబెట్ స్వయంపాలనాధికారం చెడకుండా ఉండాలని సూచించే నిబంధన ఒకటి ఆ బృందంలో లేకపోలేదు. అయితే చైనా ఆ నిబంధనను ఎంతవరకు పాటించింది యిప్పుడు ప్రపంచానికి తెలిసిన విషయమే.

పాకిస్థాన్ నిరసన

1953 లో పాకిస్థాన్‌లోని హుంజా రాష్ట్రంలోకి చైనా దురాక్రమణదారులు ప్రవేశించారు. అప్పుడు పాకిస్థాన్ పరిపాలన మంత్రి శ్రీ మహమ్మద్ [illegible] చైనా ప్రధానమంత్రి గట్టి నిరసన వ్యక్తంచేశారు. తరువాత భారత [illegible] వచ్చింది. చైనా—ఇండియా సరిహద్దు అక్రమణలు 1954 లో చైనా లాటిసారి ప్రదర్శించింది. ఉత్తర ప్రదేశ్‌లోని బారాహోతీలోకి ప్రవేశించాలని చూచింది.

ఇండియా, బర్మా, నేపాల్, పాకిస్థాన్‌తో తనకు గల సరిహద్దులలో జోక్యంచేయటానికి వీలుగా బలీయంగా కొరుకుడు పడడానికి వీలు ఉన్న ప్రాంతాలు కొరకు చైనా వెతక నారంభించింది.

1956 లో చైనా సైన్యాలు బర్మా సరిహద్దులలో సుమారు ఒక వెయ్య చదరపు మైళ్ళ ప్రాంతాన్ని ఆక్రమించాయి. 1960 లో నేపాల్‌లో జరిగిన దండయాత్రలో చైనా తన దురాక్రమణ కార్యకలాపాలను ఎక్కువగా సాగించడం మొదలుపెట్టింది. అయితే 1959 లో గూడా ఒకసారి టిబెట్‌పై దండయాత్ర జరపడం, తంగా దక్షిణాలూ దేశాన్ని విడిచి [illegible] పడం జరిగింది.

1959 లోనే చైనా, భారతదేశం, లడక్, నేపా ప్రాంతాలలో పెద్ద భూభాగాలు తనవిగా ప్రకటించింది. అప్పటినుండి భారత సరిహద్దులను తరచుగానూ, [illegible] రంగంగాను చైనా అతిక్రమించటం అలవాటైంది.

1962 అక్టోబరు 20 కి చైనా దురాక్రమణ పరాకాష్ఠ నందుకుంది. భారతదేశం లడక్, నేపా రెంటిలోను చైనా అప్పుడే పెద్ద దండయాత్ర జరిపింది. చరిత్ర ప్రపంచమంతా ఆ దుర్నయాన్ని ప్రకటించింది. ఆఫ్రికికి కొన్ని కమ్యూనిస్టు శక్తులు కూడా చైనా దురాక్రమణను ఖండించక తప్పలేదు.

—శివపతి.

లేఖలు

ధాన్యపు తూకములో రైతులకు అన్యాయం

అర్యా, మెట్రిక్‌తూకములు అమలులోకిరాక మునుపు ధాన్యపుబస్తా తూకము 166పౌనులు వుండెడిది. దానిని మెట్రిక్ మానములోనికి మార్చినపుడు 75.296 కిలోగ్రాములుగా వుండవలసియుండగా ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్లు అసోసియేషనువారు బస్తాకు 76 కి. గ్రాములని నిర్ణయించి ఆప్రకారమే తూచుకొని తీసుకొనుచున్నారు. యీ తూకములోని తేడా 704 గ్రాములు అమాయకపు రైతుల దృష్టికి వచ్చుటలేదు.

ఇది ఇలావుండగా, ధాన్యం కొనుగోలుచేసే మిల్లర్లు వారి ఏజంటుద్వారా 'వార సంచులు' లేక 'పిండిసంచులు' అని పిలువబడే రకరకపు సంచులు ఉపయోగించి దానిలో 51 కిలోగ్రాముల ధాన్యమును తూచుకొని 3 చారలస్తాయను రెండు పెద్దబస్తాలుగా లెక్కకట్టుచున్నారు. ఈ కారణముగా బస్తా తూకము 76½ కిలోగ్రాములకు పెంచబడుతున్నది.

క్రొత్తధాన్యము కొనుగోలు ప్రారంభం అగాయుతు జనవరినెల ఆఖరువరకు ఖరీదుచేసే ధాన్యములో 'నెంబు' వున్నదనే నెపముతో ధరలో తగ్గింపు పొందడమేగాక, తూకములో కనీసము ఒకకిలోగ్రాము అదనముగా వేసి తూచుకొనుచున్నారు. యీ పైవిధములుగా ప్రతిబస్తాకు రైతు 4 లేక 5 పౌన్లువరకు నష్టపోవుచున్నాడు.

గనుక ధాన్యమునుగూడా వంచదార, అపరాలు సగ్గెలాలనలే సూరు కిలోగ్రాముల బస్తాగా నిర్ణయించి వాడుకలోకి తీసుకొని వచ్చిన యీ అన్యాయములు నివారింపబడును. సరుకు నాణ్యమునుబట్టి ధరలను నిర్ణయింపవలెనేగాని తూకములో ఏ మార్పులు తేకూడదు.

రైస్‌మిల్లర్ల అసోసియేషన్ ఫండుపేరుతో రైతులపద్ద ప్రతిబస్తాకు 3 న.పై. పొన్నట నూలు చేయుచున్నారు. మిల్లర్ల అసోసియేషనును నడిపే నిమిత్తం ఫండును రైతుల వద్ద వసూలుచేయడం ఎంతమాత్రం సమర్థనీయముగాను, న్యాయముగానులేదు. ఈ అన్యాయములను వెంటనే సవరించుచూ, తగు చర్య తీసుకొన వలసినదిగా ప్రభుత్వము వారిని అర్థించదుచున్నాము.

గు. కోదండరామయ్య,
ప్రెసిడెంటు, కర్నూలుజిల్లా రైతుల సంఘము
(సానారు దవరం.)

మద్యనిషేధం- పాపపుడబ్బు

అర్యా, మద్యనిషేధమును రద్దుచేస్తే దానికివచ్చే డబ్బు పాపపుడబ్బు అని దానిని యుద్ధానికి వినియోగించిన జయము చేకూరదు అని కాంగ్రెసువారు అంటున్నారు, బీదల పొట్టకొట్టటము అని అన్నారు. కాని మద్యనిషేధాన్ని రద్దుచేసివేయడం వచ్చే ఆదాయాన్ని రక

"చాలా దాకా వచ్చాం; మళ్లీ అక్కడికో దాకా వస్తాం!"

నేఫాలో పెకింగ్ ఉద్దేశాల ఆచూకీ: అస్పష్టమైదానం అందనివండని గ్రహింపు

తేజ్‌పూర్, డిసెంబర్ 20:

చైనీయులు నేఫాలో ఎంతభాగంవరకు ముందుకొచ్చారు? ఎంతదూరం వరకు రావాలని సంకల్పించారు? వారు మళ్లీ రావటానికి ప్రయత్నిస్తారా? అనే ప్రశ్నలకు కొంతవరకు జవాబులు దొరికాయి.

పుట్‌పిల్లకు ఉత్తర దిక్కుగా ఇమీలు మైళ్ళదూరంలోఉన్న దాకోటా చైనీయులు అచటినుండి తొలగిపోయినట్లు ఒక నోటీసు అంటించి వెళ్ళారు. అందులో సంబరు 21 వ తేదీవరకు దాకో నా నేఫాలో ఉన్నది. మేము డిసెంబర్ 11 వ వ మేము దాకోను ఖాళీచేసి పోతున్నాం. ఆ మైత్రీ పర్యాటి తిరిగిస్తాం" అని వ్రాసి ఉన్నది. ఈ నోటీసు టిబెట్, ఇంగ్లీషు భాషల్లో ఉన్నది.

ఈ నోటీసుపట్టి మరికొన్ని విషయాలు పట్టి చైనూడు వర్షంలో మూడవ దినికేకాక మొదటి దానికికూడా జవాబును ఇట్టగలం. చైనీయులు దక్షిణంగా పోలేదు వచ్చారు. అమీదట ముందుకు సాగ్రలేదు. దోమోలటానికి వీల్లేనివి, అక్కడ్నుంచి దోమోలటానికి వారు చాకోనుండి దొంగిలినట్టు కన్పిస్తున్నది.

వారు ఎంతవరకు రావాలని సంకల్పించారు? ప్రశ్నకు జవాబు అంతస్పష్టంగా లేదు. అయితే వారు కొంతకాలం ఉండాలనుకోవచ్చును.

ఇప్పుడు చైదానాలను యుద్ధరంగంగా మార్చటం సాధ్యపడదని చైనీయులు గుర్తించినట్లు తోస్తున్నది. మొదట, వారికి టిబెట్‌కు సంబంధాలను ఉండవలసిన అవసరమేదికాదు. బహు కొద్దిగా అయినా సరిపెట్టుకున్నప్పటికీ కనీసం కొంతమట్టుకైనా అధికారధోరణి వారికున్నట్టు తోస్తుంది.

అదీ, కడు భారతసీమను విశేషంగా చేరుకోవలసి ఉంటుంది. భారత సీమ ముదురాలు అటుకికి సునాయాసంగా చేరుకోలేరు. కాని చైనీయులకు మంచుకూడిన 'మాయం కమములగుండా అధికారి టాటులు, తుపాకీలు రవాణా చేయటం అసాధ్యకాకపోతే కష్టంగానైనా జరగగలదు. జనాభా ఎక్కువగాఉన్న బ్రహ్మపుత్ర స్వదేశనిష్ఠ పజలసహకారంయొక్క ఆధారం వారికి లేదు. చైనాసేన సాధికారత్వం కలిగి ఉన్నదని వారు తెలిపారు.

గోరిల్లాలకు క్లిష్టమైన ఎత్తు ప్రదేశాలలో యుద్ధం చేసే విశేషమైన ఉంటే గా కూర్చబడియున్న భారతసైన్యం మరల భూమిపై చక్కని పదుపులు ఇస్తాయి. చివరిది, చైనీయులకు టిబెట్‌లో పరిజ్ఞానం అనుభవం గడించుకున్న మూలాలు ప్రదేశాలలో యుద్ధం చేయటానికి పనికివచ్చే ఉన్నారు. అందువల్లనే వారు ప్రాంతాలపై దాడిచేయడం జరిగింది. అస్సాం మైదానాలపై దాడి జరిపి ఉన్నట్లయితే పరిస్థితులు మరొక విధంగా ఉండేవి.

ఖన్నీ కేవలం ఊహలుగానే కన్పించవచ్చును కాని చైనా సైనికులకు ఒకమాసం తిండితో మాత్రమే యిచ్చి పంపినట్టు తెలుస్తున్నది. ఒక్కనెలకు మాత్రం సరిపోయే రేషన్లు యిచ్చి దీర్ఘకాలం శత్రుదేశంలో పోరాడి రమ్మని తన సేనలను పంపించే వెర్రివాడు ఎవడూ ఉండడు.

మరొక ప్రశ్న మిగిలియున్నది. చైనీయులు తొలగి పోవటానికి ఇన్నిరోజులు ఎందుకు తీసుకుంటున్నారు? వారు నోటీసులో వ్రాసిన ప్రకారం చైనీయులు తమ సేనల ఉపసంహారం ప్రారంభించినప్పటికీ 11 రోజులకు చాకోను ఖాళీచేశారు. వారికంటే బోండీలాకు ఉత్తరంగా కొద్దిపైళ్ళ దూరంలోనే ఉన్నారు. నేఫాలోని ఇతర ప్రాంతాలను వారు వదలి వెళ్ళన్నారో లేదో ఎవరికీ ఖచ్చితంగాతెలియదు. ఒకవేళ ఖాళీచేసి వెళ్ళదలచినా ఆలస్యంగా వెళ్ళదలచుకున్నారా? అలా చేస్తే శీతాకాలపు మంచు ప్రయాణసాధ్యం కాకుండా కనుమలను కప్పివేసేలోగా భారతీయఅధికారులు అచ్చటికి వెళ్ళలేరు. అలా జరిగితే మంచుతెరమాటున వక్కి చైనీయులు తాము ఆక్రమించుకున్న ప్రాంతంలో ఏం చేస్తూఉంటారు? మళ్ళా భారత్‌పై దాడి జరపటానికి సిద్ధంగా తమ సేనలనుకూడా తీసుకుంటారా?

మద్యనిషేధం రద్దు యుద్ధక్రమపికి దెబ్బ

సర్వసేవా సంఘ్ అధ్యక్షుని హెచ్చరిక

హైదరాబాదు, డిసెంబరు 19: మద్య నిషేధం రద్దు దేశరక్షణక్రమపికి నష్టాలు పడటం కన్నా అవరోధం కల్గిస్తుందని నే డిక్కడ అఖిలభారత సర్వసేవాసంఘం అధ్యక్షుడు శ్రీమన్నారాయణ్ చారి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పడిచేశారు.

నిషేధ, తిరుపతికి వెళ్తూ వారు నేడిచటికి వచ్చారు.

మద్యనిషేధం అమలులోఉన్న ప్రాంతాలలో దాన్ని రద్దుచేయటానికి జరుగు మద్యనిషేధం లేని ప్రాంతాలలో మద్యనిషేధానికి అనుకూలంగా ప్రచారం సాగించాలని వారన్నారు.

చైనా దురాక్రమణ ఫలితంగా దేశం క్లిష్టపరిస్థితి తనిఖీచేసినప్పుడు ఈ సరుదుణంలో మద్య నిషేధంయొక్క అవసరం మరింత ఎక్కువని ప్రజలు స్పష్టంగా మద్యాన్ని సేవిస్తే దేశాన్ని రక్షించేది ఎవరని వారన్నారు.

మాక్మిలన్, కెనెడీ చర్చలు

బ్రిటన్ అణుశక్తి బలం ప్రస్తావన

నాస్సౌ (బహామాస్), డిసెంబరు 20: నిన్నటిదినం జరిగిన మాక్మిలన్–కెనెడీ సమావేశంలో స్కైబోల్ట్ క్షిపణులను, అణ్వస్త్రాలన్నింటిని బ్రిటన్ నిర్వహించగల పాత్రలను గురించి కేవలం చర్చ జరిగింది. ఈ విషయాలపై యింతవరకు ఒకటిరెండుబడిక కుదరలేదని సుధ్యాహ్నం సమావేశంలోగూడా యీ అంశాలపైనే చర్చ జరుగుతుందనీ అభిజ్ఞులైన బ్రిటిష్ అమెరికన్ వర్గాలవారు తెలియజేశారు.

బ్రిటిష్ అణ్వస్త్రాలన్నీ రక్షించటానికి అనేకమార్గాలు సూచించబడ్డాయి.

అణ్వస్త్రబలం విషయంలో బ్రిటన్ తన స్వతంత్ర ప్రతిపత్తిని వదులుకునేటట్టు చేయటానికి అమెరికా పత్రిపాదించేసిన సూచనలేవీ యీ చర్చల్లో పాడగట్టలేదని బ్రిటిష్ వర్గాలవారు తెలియజేశారు.

లాంఛనంగా జరిగిన నేటి తొలిసమావేశంలో అమెరికన్ రక్షణమంత్రి శ్రీ మెక్‌నమారా, బ్రిటిష్ రక్షణమంత్రి శ్రీ తార్నీక్రాఫ్ట్‌లు కూడా పాల్గొన్నారు.

నిన్న శ్రీ కెనెడీ, శ్రీ మాక్మిలన్‌లు రెండు సార్లు సమావేశమైనారని, ఉదయం 2 గంటలు, సాయంత్రం 2½ గంటలు ఈ సమావేశాలు జరిగాయని, ఉదయము, మధ్యాహ్నం కొంతసేపు ఈ ఇద్దరు నాయకులు రక్షణ సమస్యలనుగురించి చర్చించారని హైట్‌హౌస్ కార్యదర్శి శ్రీ శాలింగర్, శ్రీ మాక్మిలన్‌వార్తా ప్రతినిధి శ్రీ జాన్ ఇనాస్‌లు ఒక ప్రకటన చేశారు.

కాంగోసమస్య విషయంలో కలాంగా, లియోపాల్డ్‌విల్లేమధ్య అదాయం పంపిణీని గురించి ఈ ఇద్దరు నాయకులు చెర్చియం విదేశాంగమంత్రి శ్రీ స్పాక్ సూచనపట్ల ముఖ్యసుతను ప్రకటించారు.

రు 30576 లు 601 గ్రా॥ బంగారు

రాజమండ్రి బ్యాంకులో పక్షణనిధికి జమ

రాజమండ్రి, డిశంబరు 20: ఈ నెల 15 వ తేదీవరకు దేశరక్షణనిధికి విరాళంగా, స్థానిక స్టేట్‌బ్యాంకులో రు 30576 లు, 601 గ్రాముల బంగారం జమకట్ట బడినదని బ్యాంకు ఏజెంటు తెల్పారు.

త్వరలోనే చైనా కొత్త ప్రతిపాదనలు

నెహ్రూను ఇరకాటాన పెట్టేయుకు పెకింగ్ ఎత్తు

లండన్, డిసెంబరు 19: హిమాలయ సరిహద్దు తగాదా సంబంధంలో రాయబారాలు, శ్రీనెహ్రూ 'లుక్స్ అండర్ ఫ్లయింగ్' సరిహద్దులను చైనా త్వరలోనే మార్చివేయవచ్చునని తెలిసినట్లు ఇండోపీడ్రాస్ న్యూస్‌ఏజెన్సీ నిపుణులు ఒకవ్యాఖ్యానించారు. ఇందులో సాధారణంగా అరవలక్ష్మి రష్యన్ వర్గాలను పేర్కొన్నారు.

ఆ సరిహద్దులపై రాయబారాలు కొత్త సంబంధాలు ప్రారంభంలో అరంభం కావచ్చునని కూడా అరుష్యక్ వర్గాలు తోస్తుంగా తెలుపుతున్నాయట.

చైనా సేనలు సెప్టెంబరు 8 కి ముందు వున్న పోస్టులకు వెనుకన్న శ్రీ నెహ్రూ మాటలు చైనావారు హాస్యాస్పదంగా అంగీకరించవచ్చు. అందుకు బదులుగా భారతసేనలు, చైనా 1959 నవంబరు 7 నాటి వాస్తవ అధీనరేఖ అని చెప్పేదానికి అవతల వుండాలని అనవచ్చు అని రష్యన్ వర్గాలవారు అన్నట్లు అ నిపేక్షకు వ్రాశారు.

చైనా ఈ ఎత్తు ఎందుకువేసేదీ స్పష్టమే 'సబబు'గా తోచే ఈ సూచనను భారత్ అంగీకరించకపోతే, అసలే చైనాలంటే గుడ గడ లాడుతున్న తటస్థదేశాల దృష్టిలో అది అసహ్యాన్ని అవుతుంది. నెహ్రూ 'సామ్రాజ్యవాదుల నమనవాదుల బంబు' అని పెకింగ్ యీ గీ చేయగలదు.

భారతదేశపు ప్రతిఘటనశక్తి క్రమంగా సడలించి, ప్రస్తుత జాలియ్యక్షర బాధ కీర్తనలు పొగడుంచుతూ అంతరించవచ్చు అని ఆ నిపేక్షకు వ్రాశారు.

బంగారం ధర తగ్గడానికి మరింత కఠినమైన చర్యలు

ప్రభుత్వ ఆలోచన: పరిమితి దాటిన నిల్వలు ప్రకటించే ఏర్పాటు: లావాదేవీల నమోదు

బొంబాయి, డిసెంబరు 19: బంగారం ధర తగ్గించడానికి ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవచ్చునని మళ్లీ భయాందోళనలు వెల్లడయినవి. బంగారం (రేటు) లావాదేవీలు నమోదుచేయడం, ఒక పరిమితి మించి వున్న బంగారంగురించి ప్రకటించడం, జరగాలన్న సూచనేగాక, ప్రభుత్వం తీసుకునే ఇతర కఠినచర్యలు మూలంగా ప్రజలు తమవద్దగల బంగారాన్ని వదులుకోవలసి వచ్చే పరిస్థితి ఏర్పడవచ్చు.

ఆదుర్య 10 గ్రాములు రు 84 వున్న దర్జా గల మంగళవారంనాటికి తిరిగి రు 119 లకు అందుకోవడంవల్ల, ప్రభుత్వం తులం బంగారంధర రు 70 లకు పడేట్లు చేయగలదా? దొంగరవాణా నిరోధించి ప్రజలు విరివిగా బంగారపుబాండ్లను కొనేట్లు పరిస్థితులు సృష్టించగలదా? అని ప్రజలకు సందేహం కలుగుతున్నది. బంగారం ధర ఇలా పుంజుకోవడంతో ప్రజలు హెచ్చుధరలకు తమ వద్దగల బంగారాన్ని అమ్మివేస్తున్నారు. దీనితో నిలువ మళ్ళీ రు 112.75 న.పై.లకు దిగింది.

తమ వద్దవున్న బంగారం నివరాలు అందించడంలో సాధారణంగా దొంగ డబ్బుతో కన్న దాన్ని గురించి మాత్రం చెప్పడంలేదు. బహిరంగంగా కొనే బంగారం సంగతి ఆదాయపు పన్ను శాఖద్వారా ప్రభుత్వానికి తెలుస్తూనే వున్నది.

బాండ్లను ప్రవేశపెట్టడానికి ముందు బంగారం క్రయ విక్రయాల గురించి రిజర్వు బ్యాంకు పరిశీలన జరిపింది. కాని ఫలితాలు ప్రచురించలేదు.

ఆభరణాల మీద సంప్రదాయంగా వుంటూ వస్తున్నమొత్తం, ఇంటో బంగారం అంతేఇంతో వుండాలన్నవాంఛ, మూలంగా బంగారం ధర తగ్గిందంటే కొనడానికి జనం ఎగబడుతారు. బంగారం దాచుకున్నవారి వివరాల గురించి అధికారపూర్వకంగా చర్య తీసుకోకపోతే, బంగారంధర తగ్గేఅవకాశంలేదు. ఆ సంగతే రిజర్వుబ్యాంకు మాజీగవర్నరు శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగారుకూడా ఆమధ్య బొంబాయిలో చెప్పారు. ప్రభుత్వం తగుప్రయత్నాలు చేస్తూనేవున్నా, ప్రజలు తమ బంగారాన్ని ఇచ్చివేసేటంతటి ఉల్లాసోత్సాహాలు చెల్లినిరుస్తున్నవా? అన్నవిషయమై సందేహం కలదని ఆయన చెప్పారు.

వెండి వాయిదావ్యాపారం అనిశ్చితంగావున్నందున బొంబాయి వెండి బంగారం మార్కెట్ ప్రతినిధులు నేడు చట్టాపట్టాపార మార్కెట్ల సంఘాన్ని కలుసుకున్నారు. మార్కెట్‌ను నిలకడగా వుంచే చర్యలు తీసుకోవాలని సూచించారు. వీరూరంలోనైనా ధరం ఎగుడు దిగుడులకు ఒక పరిమితిఅంటూ వుండాలని రు 7 లకు మించి తగ్గరాదని రు 5 లకు మించి పైకి పోరాదని కోరారు. ప్రస్తుత నిబంధనలు సడలించడం గురించి కొన్ని సూచనలు చేశారు. నాటివి పార్వర్డు మార్కెట్లనుంచి పరిశీలిస్తున్నది.

ధూల్ పేటలో 21 మంది జూదగాళ్ళ అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబరు 20: ధూల్ పేట ప్రాంతంలో మంగళవారంరాత్రి పోలీసులు పేకాడుతున్న 21 మందిని అరెస్టు చేశారు.

దాదాపు 150 మంది తో ఆ ప్రాంతంలో పేకాటిపోరుగా సాగుతున్నట్టు పోలీసులకు మంగళవారంరాత్రి వర్తమానం అందింది. వెంటనే శ్రీ పి. సి. పి. రాఘవరెడ్డి నాయకత్వంలో ఒక పోలీసుబృందం ఆ ప్రాంతానికి వెళ్ళింది. పోలీసులను చూడగానే చాలామంది డబ్బు, పేకముక్కలను వదిలి పారిపోయారు. పోలీసులు 21 మందినిమాత్రమే అరెస్టు చేయగల్గారు. రు 80 లు కూడా పోలీసులకు దొరికాయి.

భారత్‌కు రొడీసియా నుంచి 10 లక్షల పౌనులఖరీదు చేసే రాగి

శాలిస్‌బరీ, డిసెంబరు 19: భారతదేశానికి 10 లక్షల స్టెర్లింగుల విలువగల "రాగి"ని అప్పగా ఇస్తున్నట్లు రొడీషియా సమాఖ్య ప్రధాని సర్ రాయ్ వెలెన్‌స్కీ నేడు శాసనసభలో వెల్లడించారు.

"మీకు ఏవిధంగా సహాయపడగలము? అని శ్రీ నెహ్రూను నేను ప్రశ్నించాను. దానికి సమాధానంగా ప్రత్యేక షరతులపై రాగిని సప్లయి చేయవలసిందన్న కోర్కెను తెలియజేశారు" అని శ్రీ వెలెన్‌స్కీ వివరించారు. ఇంకా ఇలా అన్నారు.

"పరాటంలో స్వతంత్ర ఏర్పడినట్లు కనుపించినా, భారత్‌కు యథార్థమయిన సమాదరం పుండనేవున్నది. కనుక భారత్‌కు ఏదోఒక విధంగా సహాయపడడం మనకు తగినవున్నది. రాగి సరిత్రమకు చెందిన వారివద్దనుంచి 10 లక్షల స్టెర్లింగుల విలువకు రాగిని ఫెడరల్ ప్రభుత్వం అప్పగా తీసుకుని ఐదేళ్ళలో చెల్లిస్తుంది. ఈ షరతులు భారత్‌కు వివరిస్తాం. ఇరవై నిబంధనలుగురించి అలోచిస్తున్నాం.

బ్రిటిష్ ప్రజల అండ

సూయిడిల్లీలో ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఇండియా ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ బ్రిటిష్ కామన్వెల్త్ కమిషనరు సర్ పాల్‌గారెబూత్, రాజకీయ పైపై అలోచన లేవీలేకుండానే, బ్రిటిష్ ప్రజల భావాల కనుగుణంగా ప్రభుత్వం సహాయాన్ని అందజేస్తోందని తెలిపారు. భారత్‌ను గోలిలో దాపే ప్రయత్నాలు జరుగుతున్నన్న ప్రచారాన్ని ఖండించారు. కష్టసమయంలో లోటి కామన్వెల్త్ సభ్యుని-మిత్రుని ఆదుకోవడం తప్ప మరేమీ జరగడంలేదన్నారు. బ్రిటన్–భారతదేశాల మధ్య నిజమయిన స్నేహం వున్నట్లు, ఈ సంప్రదాయాలు బలపరుచేస్తున్నవని, ఈ స్నేహం వెనకాడకుండా చూస్తామని హామీనిచ్చారు. భారత ప్రజల నిబ్బరాన్ని, సైనికుల శక్తిని, ప్రశంసించారు. 1940 లో బ్రిటన్ అనుభవం జ్ఞప్తికితెస్తూ ఇప్పుడు భారత్ అదే స్థితిలో వున్నదని చెప్పారు. భారత్ పాకిస్థాన్ సమస్య చర్చలు జరగబోవడం శుభసూచకమని, అయితే కాశ్మీరు వగైరా సమస్యలు సూక్ష్మమైనవన్న భ్రమలో మాత్రం తాము లేమని వివరించారు.

భారత్‌కు పాశ్చాత్య ఆయుధ సహాయం గురించిన చర్చలను ముగించుకుని. అమెరికా ఉప రక్షణమంత్రి శ్రీ విలియంబుండీ లండన్ నుంచి వాషింగ్టన్‌కు బయలుదేరారు. ఎవరు, ఏమి నష్టయి చేయాలో చర్చించాలని లండన్‌లోని అమెరికా రాయబార కార్యాలయం ప్రతినిధి చెప్పారు. అమెరికా కొంత సహాయం అందజేయగా, మిగిలినదానిని బ్రిటన్ తదితర కామన్వెల్త్ దేశాలు పూర్తిచేస్తాయని భావిస్తున్నామన్నారు.

చైనా పట్టిన యుద్ధఖైదీలు: తేజ్‌పూర్ కు 3 వజట్లు తగవనం

ఇప్పటి 368 మందితో మొత్తం 607 మంది అప్పగింత

తేజ్‌పూర్, డిసెంబర్ 20.

చైనా అధికారులు నిన్న డరాంగ్‌జాంగ్ వద్ద అప్పగించిన మూడవజట్టు భారతయుద్ధఖైదీలు 368 మందితోను భారత రెడ్‌క్రాస్‌బృందం నేటి ఉదయం ఇక్కడికి చేరుకుంది.

ఈసందర్భంలో చైనావారు తమ అధీనంలో చనిపోయిన 11 మంది భారతసైనికుల భౌతిక దేహాలను కూడా రెడ్‌క్రాస్‌వారికిఅప్పగించారు.

130 తొలిజట్టులో ఈ 368 ఖైదీలను భారత రెడ్‌క్రాస్‌వారు తేజ్‌పూరుకు చేరుకు వచ్చారు. ఇందులో క్షతగాత్రులు, వ్యాధిగ్రస్తులు వున్నారు.

ఇప్పుడు ఈ జట్టు అప్పగింతతోనూ చైనావారు ఇంతవరకు 607 మంది భారతఖైదీలను పదిలిసెట్టారు. 13 మంది చనిపోయినవారి భౌతికదేహాలు అప్పగించారు.

ఈ భారతీయ సిబ్బందిని స్వానికాలమానం ప్రకారం మధ్యాహ్నం గం 2-30 లకు తిరాంగ్‌జోంగ్‌వద్ద అప్పగించటం జరిగిందని సవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

చైనీయులు టిబెట్ సింకియాంగ్‌లోని కేంద్రాలలో ఉంచిన భారతీయ యుద్ధఖైదీల కోసం భారతీయ రెడ్‌క్రాస్ 305 కార్టన్లు, 1999 పార్సిల్లు చైనా రెడ్‌క్రాస్ సంస్థకు అందజేసిందని కూడా వారి యీ ప్రకటన తెల్పుతోంది.

చైనీయుల తిష్ఠ

న్యూఢిల్లీ, డిసెంబర్ 19: నేఫా లో వ్యవహారాల విభాగంలో బోండిలాకు దక్షిణంగా చైనీయులు ఉన్నారంటూ అందిన వార్తలపై దర్యాప్తు జరుగుతోందని విదేశీవ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

బోండిలాకు దక్షిణంగా కొందరు చైనీయులు కనిపించినట్లు ఆ పట్టణం పౌర పరిపాలనా సంస్థ పంపిన సమాచారం తెల్పుతోందనీ, కాని సైనికులు ఉన్నట్లు తెలియలేదనీ అన్నారు.

చైనీయులు బోండిలాను విడిచివెళ్లేముందు సరిహద్దుప్రాంతంలోని పందులను, ఆవులను తోలుకుపోయారనీ, అస్పత్రిలో ఉన్న కుర్చీలు బల్లలు, కొన్ని పరికరాలుకూడా తీసుకుపోయారనీ ఈ అధికారి తెలియజేశారు.

పెకింగ్ ఆరోపణలు: భారత్ ఖండన

"భారతదేశంలోని చైనా పౌరులను దురుద్దేశంతో చిత్రహింస పెడుతున్నారం"టూ పెకింగ్‌చేసిన ఆరోపణలు "శేషలంబద్ధమేరకు కొనసాగినట్టివి"నని అరిపన్న నూ భారతప్రభుత్వం నాటికి తిరస్కరించింది.

కొంతకాలం గడచినతరువాత ఈ దేశం [illegible] పరిపాలనాశాఖ ప్రతినిధి చెప్పారు.

చైనీయులు పెద్దపెట్టున దండయాత్ర ప్రారంభించగానే రేఖ ప్రదేశకోసం కొన్నిసర్వులు తీసుకోవలసి వచ్చిందనీ, ఈ కారణంగా సరిహద్దు ప్రాంతాలలోని చైనా పౌరులను (పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాలలో ఉన్నవారు) విదేశీయుల చట్టంక్రింద నిర్బంధించి, రాజస్థాన్‌లోని దేల్‌లీ శిబిరానికి తరలించటం జరిగిందనీ ఆయన తెల్పారు. ఈ చర్య జరిపినా ఒప్పందం నిబంధనలకు పూర్తిగా అనుగుణంగా ఉన్నదనీ, అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధి ఒకరు నిర్బంధంలోఉన్న చైనా పౌరులను (సుమారు 2000 మంది) ఇదివరకే చూచి వెళ్ళారనీ వివరించారు.

ప్రభుత్వం, నిర్బంధంలో ఉన్న చైనీయులను జాగ్రత్తగా సభ్యించిన మీదట ఎవరివల్ల అపాయం కలుగదని భావిస్తే, వారిని విడుదల చేస్తుందనికూడా చెప్పారు.

విద్యాసంక చిర్యలతో సంబంధంవున్న చైనీయులు ఎవరైనా ఉన్నారా? అని ప్రశ్నించగా ఉన్నారని ఈ అధికారి తెలియజేశారు.

పెకింగ్ సంపిన నిరసనపత్రం నిన్న విదేశీ వ్యవహారాలశాఖకు అందింది.

'విజయ్' వజ్రం వేలం వాయిదా

భోపాల్, డిశంబర్ 20: సుప్రసిద్ధమైన 'విజయ్' వజ్రం వేలం ఎప్పుడూ జరిగేదీ ఎలాగా ఎడ్డుట్టు, యిక్కడికి అందిన వార్తలనుబట్టి తెలియవచ్చింది.

వేలంలో పాల్గొనబూనిన సురేంద్ర వ్యక్తి రావాలని కోరిన ప్రముఖ వ్యాపారసంస్థలు కోరినందువల్ల యీ సర్వ తీసుకోబడ్డది.

4.8 ముఖాలలో 44.55 కారట్ల తూకంగల యీ 'విజయ్' వజ్రం, విదుదు, సవ్యాసుల ప్రాంతంలో కొడ్డి లభించిన లోపాలు బయటపడ్డది. కోహినూర్ మొదలైన చరిత్ర ప్రఖ్యాతి నార్జించిన వజ్రాలతో 'విజయ్' అరవ స్థానాన్ని ఆక్రమిస్తున్నది.

1963 లో ఆంధ్ర ప్రభుత్వ శెలవులు

హైదరాబాద్, డిసెంబరు 19: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 1963 లో ఈ ప్రదేశంలోని పాధారణ శెలవుదినములుగా ప్రకటించింది.

సెలగాక ఆదివారాలన్నీను, జనవరి, అగస్టు నెలల్లోనుండు. అక్టోబరు నెలల్లో తప్ప మిగతా నెలల్లో రెండవ శనివారమునాడు రాష్ట్రప్రభుత్వము ఉద్యోగులకు బ్యాంకులను మూసివేస్తారు.

సాధారణ శెలవుదినాలు:

జనవరి: 1 సంవత్సరాది 14 సంక్రాంతి, 26 రిపబ్లిక్ దినము.

ఫిబ్రవరి: 26 రంజాన్.

మార్చి: 26 ఉగాది.

ఏప్రిల్: 2 శ్రీరామనవమి.

మే: 3 బుద్ధజయంతి.

అగస్టు: 3 మహర్రం ఉపవాసం. 15 స్వాతంత్ర్యదినోత్సవము, 23 వినాయక చవితి;

సెప్టెంబరు: 28 విజయదశమి.

అక్టోబరు: 2 గాంధీ జయంతి, 17 దీపావళి.

డిసెంబరు: 25 క్రిస్టుమస్.

పై తెలిపిన సాధారణ శెలవులు కాకుండా ప్రభుత్వఉద్యోగులు 1963 లో రెండురోజులు మించకుండా వాస్తవమువచ్చిన సందుగలకు శెలవు వాడుకోవచ్చును.

మద్యనిషేధం పైతుదినిర్ణయం జరిగేవరకు నీరా లైసెన్సులు

జారీచేయటానికి తమ ఆక్షేపణేమీ లేదని శ్రీ లచ్చన్నకు ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబర్ 19: మద్య నిషేధ విధానంపై ప్రభుత్వం తుది నిర్ణయం చేసేవరకు, నీరా తీసేందుకు లైసెన్సులు జారీ చేసే నిమిత్తం కొనసాగింపులు తమ అక్షేపణేమీ లేదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ గత పార్శ్వికమైక సంఘాధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న (సం.ఎల్.ఎ)కు చెప్పారని తెలుస్తోంది.

ఈ విషయాన్ని గూర్చి అబ్కారీ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావుతో చర్చించవలసిందిగా శ్రీ లచ్చన్నను ముఖ్యమంత్రి సలహా యిచ్చారు.

శ్రీ గౌతు లచ్చన్న నిన్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిని కలుసుకొన్నారు. నీరా [illegible] ప్రభుత్వం యిటీవల ఉత్పత్తులు జారీచేయడం [illegible] ప్రభుత్వం తన కష్టాలకు గురవుతున్నదని శ్రీ లచ్చన్న ముఖ్యమంత్రికి తెలిపారు.

మద్యనిషేధ విధానంపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకునే విషయాన్ని అలుముంచి, యిటీవలి ప్రభుత్వ ఉత్పత్తులు కొట్టివేయడం ద్వారా నీరా గీత పరిశ్రమలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించవలసిందిగా శ్రీ లచ్చన్న ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు.

మద్యనిషేధం రద్దు సమస్య ప్రభుత్వ విధానానికి సంబంధించిన ప్రధాన విషయం గనుక, మైనారు, మద్రాసు, కేరళ ప్రభుత్వంతో సంప్రదించిన తరువాతనే ఆ విషయమై ప్రభుత్వం నిర్ణయానికి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారని తెలుస్తోంది.

హిందీ ప్రేమీమండలి వార్షిక సమావేశం

కార్యనిర్వాహకుల ఎన్నిక

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబరు 19: సోమవారంనాడు హిందీ ప్రేమీమండలి వార్షిక సర్వసభ్యుల సమావేశం గాంధీభవనంలో జరిగింది. శ్రీ కె. వి. అయ్యస్వాస్త్రి అధ్యక్షత వహించారు.

మాజీమంత్రులు శ్రీ మల్లిఖార్జున పట్నం రాజు, శ్రీ వినాయకరావు విద్యాలంకార్ వగైరా సభ్యులు సమావేశం గాంధీభవనంలో జరిగింది. శ్రీ కె. వి. అయ్యస్వాస్త్రి అధ్యక్షత వహించారు.

మాజీమంత్రులు శ్రీ మల్లిఖార్జున పట్నం రాజు, శ్రీ వినాయకరావు విద్యాలంకార్ వగైరా సభ్యులు సమావేశం గాంధీభవనంలో జరిగింది. శ్రీ కె. వి. అయ్యస్వాస్త్రి అధ్యక్షత వహించారు.

ఈ క్రిందివారు 1963 సంవత్సరానికి కార్యనిర్వాహకులుగా ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షుడు శ్రీ వి. పి. రాఘవాచారి ఎం. ఎల్. సి.

ఉపాధ్యక్షులు—శ్రీ పి. ఎం. కృష్ణమూర్తి, మద్నాయర్.

కోశాధికారి—శ్రీ బి. వి. రమణారావు.

కార్యదర్శి—శ్రీ పి.నాథ్. నరసింహమూర్తి.

సంయుక్త కార్యదర్శులు—శ్రీ సి. వి. చలపతి, శ్రీ కె. నటరాజశాస్త్రి.

గుణదేవియాతో విదేశీ దౌత్య ప్రతినిధుల చర్చలు

న్యూఢిల్లీ, డిసెం 19: లాహోర్ హాకీ అసోసియేషన్, దక్షిణ వియత్నామ్ కాన్సుల్ జనరల్ ఈనెల కామన్వెల్త్ సంబంధాల కార్యదర్శి శ్రీ వై. డి. గుణదేవియాను కలుసుకున్నారు.

పాగా కంపెనీనుండి 82 మంది వాలంటీర్లు

దక్షిణసంస్థలో చేరటానికి ప్రాగా పరిక్షలు సంస్థకు చెందిన 82 మంది నిపుణులైన కార్మికులు ముందుకువచ్చారు. వారిని ఈ క్రింది వర్గాలుగా విభజించవచ్చును.

ఫిట్టర్లు 28 మంది: మిల్లర్లు–12, గ్రైండర్లు–9–, మెషీనిస్టులు – 5, టర్నర్లు–4. షేపర్లు–3, ఇన్స్పెక్టర్లు–3, హోల్డర్లు–2, ఫౌండర్–1, బోరర్–1. మోటారు మెకానిక్–1, సెయింటర్–1, టైండర్–1, ఇతరులు–7.

[illegible] నమోదుచేసుకున్నారు. ప్రస్తుత అభ్యర్థనల పరిస్థితిలో సదరుసంస్థలకు అధిక సంఖ్యలో నిపుణులైన అనుభవజ్ఞులైన సాంకేతికులు కావలసివస్తున్నారు.

వైజాగ్‌లో కొందరు ఇదివరలో బ్రెంబో ఫ్యాక్టరీలో పనిచేశారు.

నేషనల్ డెమాక్రాటులు; నిధికి జీతంలో 10 శాతం

నేషనల్ డెమాక్రాటులు అదివారంనాడు శ్రీ అత్తరుర్యోగ్ ఎం. ఎల్. సి. అధ్యక్షతన సమావేశమై చైనాదురాక్రమణను ఎదుర్కొనటంలో దేశరక్షణకు ప్రభుత్వం జరిపే పోరాటంలో తమ సహకారాన్ని సమాకారం ఉండేలా ప్రచురద్వారా ఒకతీర్మానం చేశారు. చైనా దురాక్రమణ అంతమయ్యేవరకు రక్షణనిధికి నెలనెలా తమజీతాలనుండి 10 శాతం తగ్గించటానికి వారు ఆంధ్రప్రదేశ్ శాసన సచివాలయ కార్యదర్శికి అనుమతి నిచ్చారు.

దేశరక్షణకు అవసరమైన అదనపు సొమ్మును సేకరించటానికి మద్యనిషేధానికి సంబంధించిన శాసనాలు, నిబంధనలను రద్దుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం మరొక తీర్మానం చేసింది.

పొదుపు అవశ్యకత; శ్రీ నగేష్ సతి ఉద్ఘాటన

జీతాలనుండి పొదుపుచేసే నిర్మంగా ఏర్పడటానికి నేడు రాజభవనం సిబ్బంది శ్రీమతి రాజకుమారి శ్రీ నగేష్ అధ్యక్షతన సమావేశమయ్యారు. వ్యక్తిగత ఉపయోగానికి దేశరక్షణకు పొదుపుచేయటం అవసరమని శ్రీమతి రాజకుమారి శ్రీ నగేష్ విన్నవించారు. సిబ్బంది సభ్యులు మితవ్యయాన్ని పాటించి పొదుపుచేసిన మొత్తాన్ని జాతీయ పొదుపు సెక్యూరిటీల్లో పెట్టబడి పెట్టాలని వారు విజ్ఞప్త

స్వయంనిర్ణయాధికార రహిత దేశాలలో జాతివివక్షత

వెంటనే రద్దుకావాలని సమితి సర్వప్రతినిధిసభ తీర్మానం

న్యూయార్క్, డిసెంబరు 19: స్వయం నిర్ణయాధికార రహిత దేశాలలో జాతి వివక్షతా విధానాలన్నవెంటనే రద్దుచెయ్యాలని కోరుతూ ధర్మకర్తృత్వసంఘం లోగడచేసిన తీర్మానాన్ని సమితి సర్వప్రతినిధిసభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఆ దేశాలను పరిపాలిస్తున్న రాజ్యాలు, వాటికి సంబంధించిన రాజకీయ, రాజ్యాంగ విషయకమైన సమాచారాన్ని సమితికి అందచెయ్యాలనీ ఎజ్జస్తిచేయాలని ధర్మకర్తృత్వ సంఘం ఆమోదించిన మరొక తీర్మానాన్ని కూడా సర్వప్రతినిధి సభ ఆమోదించింది. ఈ తీర్మానం 97-0 ఓట్లతో నెగ్గింది. మూడు రాజ్యాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

స్వయంనిర్ణయాధికారరహిత దేశాలకోసం ఏర్పాటుచేసిన ప్రత్యేకసంఘాన్ని, కొన్ని రాజ్యాలు ప్రతిపాదించినట్లుగా వలసల రద్దు సంఘంలో విలీనం చెయ్యకుండా, విడిగానే ఉంచాలని సర్వప్రతినిధిసభ నిర్ణయించింది.

సమితి ఆర్థిక దుస్థితి పరిష్కారణకు ప్రత్యేక సమావేశం

సమితి ఆర్థికదుస్థితిని పరిష్కరించేందుకు వచ్చే వసంతకాలంలోగా సర్వ ప్రతినిధిసభ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చెయ్యాలని కోరుతూ ఐదు రాజ్యాలు ప్రతిపాదించిన ఒక ముసాయిదా తీర్మానాన్ని సర్వ ప్రతినిధిసభ బడ్జెట్ సంఘం ఆమోదించింది.

ఈ సందర్భంలో ఒక ప్రత్యేక సరిఅీక బృందం సమర్పించే నివేదికదృష్ట్యా సమితి ఆర్థికదుస్థితి గూర్చి చర్చించేందుకు 1963 జూన్ 30 వ తేదీలోగా సర్వ ప్రతినిధిసభ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచెయ్యాలని సంఘం నిర్ణయించింది. ఈ తీర్మానానికి అనుకూలంగా 53 రాజ్యాలు ఓటుచేశాయి. 20 రాజ్యాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

కాంగోలో సమితి కార్యకలాపాల నిర్వహణకు నిధులు చెల్లిస్తూ నేటుండాలంటూ డెన్మార్క్, నార్వే, స్వీడన్‌దేశాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని కూడా సంఘం ఆమోదించింది.

కాంగోలో సమితి కార్యకలాపాలకోసం 1963 జూన్ 30 వ తేదీవరకూ నెల నెల కోటి డాలర్లకు మించకుండా నిధులు కేటాయించేందుకు సమితి కార్యదర్శికి సంఘం అధికారమిచ్చింది.

పశ్చిమాసియాలోని సమితి అవసర సైనిక దళాలకు ధనం కేటాయిస్తూనే ఉండాలన్న సూచననుకూడా సంఘం ఆమోదించింది. స్కాండినేవి యాదేశాలు ప్రతిపాదించిన తీర్మానం మూడవభాగంలో ఈ సూచన ఉన్నది.

పశ్చిమాసియాలోని సమితి సైనిక కార్యకలాపాల నిర్వహణకు 1963 జూన్ 30 వ తేదీ వరకూ నెలకు 15 లక్షల 80 వేల డాలర్లకు మించకుండా ఖర్చుచేసేందుకు ఈ తీర్మానం ఉథాంట్‌కు అధికారం ఇచ్చింది.

అంతర్జాతీయ సహకార వత్సరం

నెహ్రూ పథకం: సర్వప్రతినిధిసభ ఆమోదం

అంతర్జాతీయ సహకారవత్సరం జరుపుకోవాలంటూ శ్రీ నెహ్రూ సూచించిన పథకాన్ని ప్రోత్సహించాలని సర్వప్రతినిధి సభ అంగీకరించింది.

సమితి 20 వార్షికోత్సవం 1965 లో జరుగుతుంది కాబట్టి, ఈ పథకాన్ని ఆ నాడే అమలుచెయ్యవచ్చని సూచించింది.

ఈపథకాన్ని శ్రీ నెహ్రూ ఒక సంవత్సరంక్రితం సమితి ముందు ఉంచారు. "ప్రపంచం సంపూర్ణంమీద కాక సహకారం మీదనే ఆధారపడి ఉంటుందన్న" భావాన్ని సమితి నొక్కిచెప్పాలని వారు సర్వప్రతినిధి సభకు విజ్ఞప్తిచేశారు.

సమితి విరాళాల సంఘం

భారతప్రతినిధి ఎన్నిక

సమితి విరాళాల సంఘంలో ఖాళీగాఉన్న ఒక స్థానానికి భారత శాశ్వత ప్రతినిధి (శ్రీ బి. ఎన్. చక్రవర్తి) నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఒట్టావాలో భారత హైకమీషనర్‌గా ఉన్న శ్రీ పి. ఎస్. రఘూ ఈనెల ప్రారంభంలో తన పదవికి రాజీనామా చెయ్యటంతో ఈ ఖాళీ ఏర్పడింది. శ్రీ రఘూ అప్పుడు ఈ సంఘం అధ్యక్షుడుగా పనిచేస్తున్నారు.

ఆఫ్రికా ఆర్థిక ఉపసంఘంలో పాల్గొనేందుకు స్థానం ఉండరాదంటూ పచ్చిన తీర్మానాన్ని పరిమిత ఆర్థిక, సామాజిక వ్యవహారాల సంఘం నిన్న తిరస్కరించింది.

బర్హంపూర్ యువజన నాటకసంఘం విరాళం

బర్హంపూర్, డిసెంబరు 20: బర్హంపూర్ యువజన నాటకసంఘంవారు ఈ నెల 15 వ తేదీన దేశరక్షణనిధి సహాయార్థం "కీర్తిశేషులు" అన్న నాటకాన్ని తెలుగులో ప్రదర్శించారు. ఈ సందర్భంగా వసూలైన రు 850 లు రక్షణనిధికి యివ్వబడుతుంది.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor: S Sambhu Prasad Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703.

భారత విదేశాంగ విధానం

కేంద్రంతో విభేదంలేదని కేరళ ముఖ్యమంత్రి వెల్లడి

తిరువనంతపురం, డిసెంబరు 20: ఏ రాజ్యకూటమిలోనూ చేరరాదన్న విధానం విషయంలో భారత ప్రభుత్వానికి తమకూ అభిప్రాయభేదమేమీలేదని కేరళ ముఖ్యమంత్రి ఆర్. శంకర్ నేడిక్కడ అన్నారు.

ముఖ్యమంత్రి ఢిల్లీనుంచి రావటంతోటే నివాసాశ్రయంలో పత్రికా విలేకరులు కలుసుకొని స్థానిక లా కాలేజీలో ఆయన ఇటీవలచేసిన ప్రసంగం కొంత గందరగోళం కలిగించిందని అనగా, అటువంటిదేమీ లేదంటూ ఈ అభిప్రాయం వెల్లడించారు. ఆ ఉపన్యాసంలో తాము పూర్వరంగం కొంత వివరించారనీ, ఆ విధాన విజయంలో తమకు సందేహంలేదనీ, సందేహాలు వున్నాయని నేను అన్నట్లు ఏ పత్రిక అయినా ప్రచురించి వున్నట్లయితే, అటువంటిదేమీ లేదని ఆ పత్రికకు చెప్పాలనీ ఆయన అన్నారు.

భూసంస్కరణలకు సంబంధించిన శాసనాలకు కోర్టుబాధ తప్పించే రాజ్యాంగ సవరణ బిల్లు త్వరలోనే రాగలదన్నారు.

అవాంతర పరిస్థితిదృష్ట్యా, సూడప్రణాళిక ఖర్చు మరింత పెరగవచ్చునని, అముఖ్యమైన పథకాలను కొన్నిటినివిరిచిపెట్టినారక్షణ దృష్ట్యా ఈ పెరుగుదల తప్పదనీ ఆయన అన్నారు. ప్రణాళికా కార్యక్రమంలో విద్యుదుత్పత్తి, నీటిపారుదల పథకాలకు సంబంధించిన స్కీములకు అధిక ప్రాధాన్యం ఇస్తారనీ వ్యవసాయ పథకాలకు కూడా అధిక ప్రాధాన్యముంటుందనీ ఆయన అన్నారు. రక్షణ కృషికి ఏ మాత్రం దోహదంచేసే పరిశ్రమకైనా సరే అధిక ప్రాధాన్యం లభిస్తుందన్నారు.

ఆచార్యభావేకు అస్వస్థత

ఇద్దరు కలకత్తావైద్యుల పరీక్ష

కలకత్తా, డిసెంబరు 19: అస్వస్థులుగా ఉన్న ఆచార్యవినోబా భావేకు చికిత్సచేయడానికి నిన్నరాత్రి ఇక్కడనుంచి ఇద్దరు ప్రముఖ వైద్యులు హడావిడిగా కాండిసిబ్-డివిజన్‌లోని పాదయాత్రా శిబిరానికి దయలుదేరి వెళ్ళారు.

శిబిరంనుంచివచ్చిన ఒక ప్రత్యేక వార్తాహరుడు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌ను కలుసుకున్నారు.

ముఖ్యమంత్రి వెంటనే ఇద్దరు వైద్యులను అక్కడకు పంపారు. వారు ఈవేళ వినోబాజీని పరీక్షించారు.

ఆచార్యభావేకు రాత్రిళ్ళు నిద్రపట్టకపోవటం లేదు. అయినప్పటికీ వారు తమపాదయాత్ర కార్యక్రమాన్ని వాయిదా వేసుకోలేదు. మామూలుప్రకారం నిన్న పదిమైళ్ళు ఈవేళ ఏడుమైళ్ళు నడిచారు.

కేంద్ర పౌరరక్షణసంఘం ఈనెల 18-వ తేదీన ఢిల్లీలో సమావేశమైనప్పుడు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రసంగించారు.

సైన్యంలో చేరడానికి మద్రాసు డాక్టర్ల సంకోచం

తక్కువ జీతాలు ఉద్యోగంలో అసౌకర్యాలు ప్రధాన కారణాలు

మద్రాసు, డిసెంబరు 19: సీఫాలో పనిచేయడానికి తాత్కాలికంగా కమిషన్‌లు ఇచ్చి సైన్యంలోకి డాక్టర్లను తీసుకొనడం విషయమై భారత ప్రభుత్వం ప్రారంభించిన పథకం అంత బాగా పనిచేయడంలేదు మద్రాసులో డాక్టర్లెవరూ ఇందుకోసం ముందు రావడంలేదు. ఈ సందర్భంలో ప్రభుత్వం సమకూరుస్తున్న ఉద్యోగ పరిస్థితులు అంత అనుకూలంగా లేకపోవడమేనని తెలుస్తున్నది.

సైన్యంలో వైద్యులుగా చేరితే ఉద్యోగ పరిస్థితులు ఎట్లా వుండేది మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు ఒక సర్క్యులరు జారీచేశారు. ఐతే ఇందులో అత్యవసర పరిస్థితి అంతకాలం సైన్యంలో పనిచేసివచ్చిన అనంతరం తిరిగి రాష్ట్రవైద్యవిభాగంలో ఆవచ్చినవారికి కల్పించడే ఉద్యోగావకాశాలను గురించిగాని, లేకపోతే అందువల్ల వారికికల్గే లాభాలను గురించిగాని ఏమీలేదు. ఇప్పుడు వైద్యులు సైన్యంలో చేరడానికి ముందుకు రాకపోవడానికి ఇది ఒక ముఖ్య కారణంగా పేర్కొనబడుతున్నది. కాబట్టి ఈ అనంతర సౌకర్యాలను గురించి స్పష్టమైన ప్రకటనవిడుదలయినాజరిగితే, చాలామంది డాక్టర్లు సైన్యంలో చేరడానికి ముందుకు రాగల అవకాశం వుంది.

అదీకాక కేంద్ర ప్రభుత్వం ఇస్తానంటున్న కమిషన్ ఉద్యోగంలోగూడా కొన్ని లోపాలు వున్నట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా పెద్ద డాక్టర్లకు, పోస్టుగ్రాడ్యుయేట్లయిన వైద్య విద్యార్థులకు, డాక్టర్లకు ఆ ఏర్పాట్లు అంతగా రుచిస్తున్నట్లు కన్పించడంలేదు. ఇక్కడపెద్ద డాక్టర్లయినవారు సైన్యంలో చేరితే అక్కడ వారిని వారికంటే తక్కువ అనుభవము, తక్కువ చదువువున్న డాక్టర్ల కింద అసిస్టెంట్లుగా నియమిస్తారట. ఇది ఎవరికి అంగీకార యోగ్యం కావడంలేదు.

అదీకాక కొన్ని సందర్భాలలో సైన్యంలో చేరితే ముట్టే జీతాలుగూడా అంతంత మాత్రంగా వుంటున్నట్లు తెలుస్తున్నది. తమధ్య మద్రాసులో డి. ఎం. ఎస్. అన్ని ఆస్పత్రుల అధినేతలకు కొన్ని ఆదేశాలు పంపించారట. మూడురోజులలో సైన్యంలో చేరదలచుకున్న డాక్టర్లెవరో ముందుకు రావాలని ఆయన కోరారట, కాని సైన్యంలో చేరితే వచ్చే జీతాల సంగతి చూచి ఎవ్వరు ముందుకురారేమోట. స్పెషలిస్టు ప్రాక్టీసుతో సైన్యంలో ఇస్తామంటున్న జీతాలకన్నా రెట్టింపు ఈ డాక్టర్లు సంపాయిస్తున్నారు. ప్రభుత్వం ఇస్తామంటున్న జీతం ఇప్పుడు వారికి వస్తున్నజీతంకన్నా కొంచెం మెరుగ్గావున్నా అది సీఫాలో సంసారాలతో జీవించాలంటే సరిపోదని డాక్టర్లు అనుకుంటున్నారు.

ఒక్కహౌస్ సర్జన్లకుమాత్రం సైన్యంలో చేరితే బాగుండును అని అనిపిస్తున్నట్లు తెలుస్తున్నది.

ప్రధానినెహ్రూతోసర్దార్ స్వరణ్‌సింగ్ చర్చలు

న్యూఢిల్లీ, డిశంబరు 20: రైల్వేమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడు ప్రధాని శ్రీ నెహ్రూతో సంతనాలు జరిపారు. వారు భారత-పాకిస్థాన్ మంత్రుల స్థాయిచర్చల్లో పాల్గొనే ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్నారు.

భారత ప్రతినిధివర్గం డిశంబరు 25 వ తేదీన ఢిల్లీనుండి బయల్దేరి రావల్పిండి నెళ్ళాలని అనుకుంటున్నారు.

అస్సాం ముఖ్యమంత్రి, శ్రీ బి. పి. చలిహా కూడా నేడు ప్రధాని శ్రీ నెహ్రూతో సమావేశమయ్యారు.

రక్షణసిబ్బంది కుటుంబాల వారికి సౌకర్యాలు

శ్రీ సంక్షేమశాఖ అజ్మాయిషీలోని సంస్థలలో చేరటానికి వీలుకల్పిస్తూ ప్రభుత్వ ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 19: మహిళా సంక్షేమశాఖ అజ్మాయిషీ క్రింద వుంటున్న సేవా సదనాలు, వృత్తి విద్యాశిక్షణ కేంద్రాలు, బాలల గృహాలు, స్టేట్ ఆఫ్టర్ కేర్ హోమ్స్‌లో నివసించకోరేవారిని చేర్చుకోవడానికి ప్రస్తుతము కొన్ని నిబంధనలున్నవి. రక్షణశాఖ సిబ్బంది, అనగా సైనికులు మొదలైన వారిపై ఆధారపడి వున్నవారు సైన్యసంస్థలలో చేరడానికి ప్రస్తుతపు నిబంధనలకు అంగీకరించడం సాధ్యపడకపోవచ్చని ప్రభుత్వం భావిస్తున్నది. అందుచేత, ఈ సంస్థలలో చేరదలచే—సైనికులు తదితర రక్షణ సిబ్బంది పిల్లలు, భార్యలు, విధవల విషయంలో, వయోపరిమితులతో పాటు ప్రస్తుతపు నిబంధనలను అవసరమైనంత మేరకు తొలగించవచ్చని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. అయితే వీరు తమవారి తాలూకు సైనికాధికారులనుండి సర్టిఫికేట్ తేవలసివుంటుంది. వీరు సైనిక శ్రేణోద్యోగి కుటుంబానికి చెందినవారని, సైన్యసంస్థలలో దేనిలోనైనా చేర్చుకోవచ్చని సైనికాధికారి సర్టిఫికెట్ వ్రాసియివ్వాలి.

మహిళాసంక్షేమ శాఖక్రిందవున్న సైన్యసంస్థలలో ప్రస్తుతమున్న ఖాళీ స్థానాలలోను, ముందుముందు ఏర్పడే ఖాళీలలోను రక్షణోద్యోగుల భార్యలను, పిల్లలను, విధవలను చేర్చుకోవలసిందిగా మహిళాసంక్షేమశాఖ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మండలివారుకూడా ఆదేశాలు జారీచేశారు.

అనంతపురం జిల్లాలో రక్షణనిధి వసూళ్లు

ఇంతవరకు రు 1 లక్ష 27 వేలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 20: అత్యవసర పరిస్థితి ప్రకటించబడిన నాటినుండి డిశంబరు 8 వ తేదీవరకు అనంతపురం జిల్లాలో రక్షణనిధికి వసూలైన మొత్తం రూ. 1,27,746.85.

నల్గొండజిల్లా శ్రీ అల్లాయార్‌ఖాన్ నవంబరునుండి అత్యవసర పరిస్థితి అంతమయ్యేవరకు ప్రతివెలా ఒకరోజు జీతాన్ని విరాళమిస్తున్నారు.

గౌతు లచ్చన్న విజ్ఞప్తి

రక్షణ ప్రయత్నాలన్నిటిలో ఉత్సాహంతో పాల్గొనాలని జాతీయ రక్షణ నిధికి ఉదారంగా నిరాకాలనివ్వాలని ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షుడు, ప్రదేశ్ శాసన స్వతంత్రపార్టీ నాయకుడు, శ్రీ జి. లచ్చన్న ఎం. ఎల్. ఏ. పార్టీ సభ్యులకు, సానుభూతిపరులకు విజ్ఞప్తి చేశారు.

జనవరి 26, 1963, లోగా రు 3 కోట్లు సేకరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజా రక్షణ సంఘం నిర్ణయించింది. ఆ సందర్భంలో సంఘం తరఫున, జిల్లాల పర్యటనకు వెళ్తున్న ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు తరఫున తామే విజ్ఞప్తిని చేస్తున్నారని శ్రీ లచ్చన్న ప్రకటించారు.

సినిమా స్టుడియోలా! తప్పు ఉక్కు మిల్లులా! అబద్ధం

భారత్‌పట్ల చైనా ఈర్ష్య: డా॥ చంద్రశేఖర్ వెల్లడి

మద్రాసు, డిసెంబరు 19: భారతదేశం అంటే చైనాకు ఈర్ష్య. అందుకే ఈ దండయాత్ర-అని జనాభా నిపుణుడు డా॥ ఎస్. చంద్రశేఖర్ నేడిచ్చట పేర్కొన్నారు.

డా॥ చంద్రశేఖర్ కొంతకాలం క్రింద చైనాలో పర్యటించారు. ఆసందర్భంలో ఒక చైనామంత్రి ఆయనన్న భారతదేశంలో సినిమా స్టుడియోలు వున్నాయా అని అడిగారట. అందుకు డా. చంద్రశేఖర్ భారతదేశంలో చాలా స్టుడియోలు వున్నాయని, సినిమాల నిర్మాణంలో ప్రపంచంలో భారతది మూడోస్థానమని చెప్పారట.

అప్పుడు ఆ చైనామంత్రి ఈర్ష్యతో "అబద్ధాలు చెప్పకండి" అన్నారట.

అదే పర్యటనలో డా. చంద్రశేఖర్ చైనావారి ఒక ఉక్కు కర్మాగారాన్ని చూడటానికి వెళ్ళారట. అప్పుడుగూడా ఆ మంత్రి "మీ దేశంలో ఉక్కుకర్మాగారాలు వున్నాయా?" అని అడిగారట.

"ఒకటేమిటి, అనేకవున్నాయి. ఇందులో మూడు స్వాతంత్ర్యం వచ్చినతర్వాత రష్యా, బ్రిటన్, జర్మనీల సహాయంతో నిర్మాణంఅయినాయి" అని డా. చంద్రశేఖర్ చెప్పారట.

అప్పుడు ఆమంత్రి "ఏమి! నేతాకోళమా!" అన్నారట.

ఇట్లా భారతదేశం అభివృద్ధిపట్ల నేగాక, భారతప్రభుత్వ తటస్థ విదేశాంగవిధానం అన్నాగూడా చైనాకు పడదని, "భారతదేశం ఇటు సమ్యాసిస్తు రాజ్యాలుండి, అటు కమ్యూనిస్టు రాజ్యాలనుండి బెదిరింపులు" అని చమంత్రి దగరో తను ఈర్ష్యనంతా ప్రకటించారని డా. చంద్రశేఖర్ చెప్పారు. -వాఫెన్

ప్రాథమిక పాఠశాల టీచర్ల తొలగింపు

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబర్ 18: ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్‌కు ఉపాధ్యాయుని యోజకవర్గంనుండి కొత్తగా ఎన్నికైన సభ్యుల గౌరవార్థం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘంవారు నిన్న జరిగిన సభలో—ఈ విద్యాసంవత్సరంలో నియమితులైన కొందరు ఉపాధ్యాయులను తొలగించే ఉత్తర్వు విషయమై అందోళన నెల్లడించబడినది.

శ్రీయుతులు పి. నరసింగరావు, డి. సుబ్బశాస్త్రి, కూర్మావాచ్యులు, పి.శ్రీరామమూర్తి, సి. హెచ్. లక్ష్మయ్య, ఎస్. రామకృష్ణయ్య, వి. సి. రాఘవాచారిగార్లను రాష్ట్ర ఉపాధ్యాయ సంఘంవారు గౌరవించారు. ఉపాధ్యాయసంఘం ప్రధానకార్యదర్శి (డా. ఆనందరావు మాట్లాడుతూ, విద్యాశాఖ డైరెక్టరు ఉత్తర్వులవల్ల 1600 మంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఉద్యోగాలు కోల్పోతారని, వీరిలో చాలామంది ఉపాధ్యాయశిక్షణ పొందినవారేనని, యిది సమాజంగా ఉపాధ్యాయులకు విరాలాన్ని కల్గించిందని అన్నారు.

రాష్ట్ర ఉపాధ్యాయసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వి. పి. రాఘవాచారి (ఎం. ఎల్. సి.), ప్రధానకార్యదర్శి శ్రీ ఆనందరావు నిన్న ముఖ్యమంత్రిని కలుసుకొని, కొంతమంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తొలగింపు (శ్రీ టెంప్ మెంట్) పట్టభద్రాన్ని పరిరక్షించి తిరిగివచ్చారు. ముఖ్యమంత్రి ఉపాధ్యాయసంఘం ప్రతినిధులు చెప్పిందంతా విని, అవసరమైనదని చేస్తానని హామీయిచ్చారని తెలిపింది.

అచార్యభావేకు అస్వస్థత

ఇద్దరు కలకత్తావైద్యుల పరీక్ష

కలకత్తా, డిసెంబరు 19: అస్వస్థులుగా ఉన్న ఆచార్యవినోబా భావేకు చికిత్సచేయడానికి నిన్నరాత్రి ఇక్కడనుంచి ఇద్దరు ప్రముఖ వైద్యులు హడావిడిగా కాండిసిబ్-డివిజన్‌లోని పాదయాత్రా శిబిరానికి దయలుదేరి వెళ్ళారు.

శిబిరంనుంచివచ్చిన ఒక ప్రత్యేక వార్తాహరుడు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌ను కలుసుకున్నారు.

ముఖ్యమంత్రి వెంటనే ఇద్దరు వైద్యులను అక్కడకు పంపారు. వారు ఈవేళ వినోబాజీని పరీక్షించారు.

ఆచార్యభావేకు రాత్రిళ్ళు నిద్రపట్టకపోవటం లేదు. అయినప్పటికీ వారు తమపాదయాత్ర కార్యక్రమాన్ని వాయిదా వేసుకోలేదు. మామూలుప్రకారం నిన్న పదిమైళ్ళు ఈవేళ ఏడుమైళ్ళు నడిచారు.

గుంటూరు పొగాకు కంపెనీ వివాదం

కార్మిక కోర్టును ఉదహరింపు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, డిశం 20: గుంటూరులోని భారత జాతీయ పొగాకు కంపెనీ యజమానులు, కార్మికుల మధ్య చెలరేగిన పారిశ్రామిక వివాదం గుంటూరు కార్మిక కోర్టుకు ఉదహరించబడింది.

హోటలు మూసివేయటం గురించి మంబాలు హిందూ రెస్టారెంట్ యజమానులు, సనివారాల సుధ్య తలెత్తిన వివాదంకూడా గుంటూరు కార్మిక కోర్టులు ఉదహరింపబడింది.

మెడికల్ చైర్మన్‌గా జగదీశ్వరయ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశం 20: మెడికల్‌బోర్డు చుబపాలిటీ చైర్మన్‌గా శ్రీ ఎల్. జగదీశ్వరయ్య, డెప్యూటీ చైర్మన్‌గా శ్రీ పి. లక్ష్మీనరసింహారావు నియమించబడ్డారు.

తాసిల్దారు శ్రీ డి. లక్ష్మణరావు, లిక్విడేటింగ్ ఆఫీసరు ఈ ఎన్నికలు జరిపారు.

సిమెంటు నిల్వలతనిఖీ

రెవెన్యూ అధికారులకు అధికారం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 19: 1962 ఆంధ్రప్రదేశ్ సిమెంట్ కంట్రోలు ఉత్తర్వులోని 13 వ క్లాజు క్రింద నియమించబడ్డ స్థాయివారు గల రెవెన్యూ అధికారులకు, కంట్రోలు సరకుల శాఖ డైరెక్టరు కార్యాలయంలోని అసిస్టెంట్ డైరెక్టర్లకు అధికారాలను యిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

నిల్వదారులు (స్టాకిస్టుల) స్థాయిలో సిమెంటుపై పూర్తి కంట్రోలు ప్రవేశపెట్టినందున, కొందరు డీలర్లు సిమెంటును కర్రీ చేయడం, చిన్న బజారులో నిష్క్రియాచరణం లాంటి అక్రమ సిద్ధాంతులకు దిగివస్తున్నారు. ఇలాంటి అక్రమాలు జరుగకుండా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ, తదితర అధికారులకు అధికారాలను యిచ్చింది.

1962 ఆంధ్రప్రదేశ్ సిమెంట్ కంట్రోలు ఉత్తర్వు 13 వ క్లాజుప్రకారం పైజెప్పిన రెవెన్యూ అధికార్లు, అసిస్టెంట్ డైరెక్టర్లకు, సిమెంట్ స్టాకిస్టుల ఇళ్లలోకి, సిమెంటు నిల్వచేసిన ఇళ్లలోకి ప్రవేశించేందుకు, ఆ ఇళ్లలో వెతికేందుకు అధికారముంటుంది.

హైదరాబాద్ నగరపాలక సంఘం పరిధుల్లోపల క్రిందివారికి పైజెప్పిన అధికారాలుంటవి. (1) అసిస్టెంట్ డైరెక్టరు (కంట్రోలు సరకుల డైరెక్టరు కార్యాలయం) ఉక్కు; (2)అసిస్టెంట్ డైరెక్టరు (కంట్రోలు సరకుల డైరెక్టరు కార్యాలయం), ప్రధాన కార్యాలయం; (3) కంట్రోలు సరకుల డైరెక్టరు కార్యాలయంలో నియమింపబడే ఏ యితర డైరెక్టరయినా.

హైదరాబాద్ నగరపాలక సంఘం పరిధుల్లోపలి ప్రాంతం తప్ప తక్కిన అన్ని జిల్లాలలో- (1) అదనపు కలెక్టర్లకు, జాయింట్ కలెక్టర్లకు, కలెక్టర్లవద్ద నిచేసే గజెటెడ్ సర్వెంట్స్‌కు; (2) తమ తమ సబ్-డివిజన్‌లలో డిప్యూటీ కలెక్టర్లు లేక రెవెన్యూ డివిజనల్ అధికార్లకు అసిస్టెంట్ కలెక్టర్లకు, సబ్- కలెక్టర్లకు; (3) తమ తాలూకాలు లేదా సబ్- తాలూకాలలో (ఇండిపెండెంట్ పవర్లిలేనివి) డిప్యూటీ తహసిల్దారులలో నుండి తహసిల్దారులు పై అధికారాలు యివ్వబడినవి.

చైనీయుల ఆహారం

ఏమాత్రం రుచిగాలేదనిపెల్లడి

తేజ్‌పూర్, డిసెంబరు 20: భారతీయ యుద్ధ ఖైదీలకు చైనీయులు బొత్తిగా తినటానికి పిలుకాని అరుచ్యమైన ఆహారం సప్లై చేశారని ఇక్కడికి అందిన వర్తమానం వల్ల తెలిసింది.

నిన్న మధ్యాహ్నం బొండిల్లాలో మన సివిల్ అధికార్లు కలుసుకున్న తరువాత, మొదటిసారి కడుపునిండా ఆ ఖైదీలు భోజనం చేశారు. టీ, బిస్కట్లు, పండ్లు వారికి లభించాయి.

పెండరు నోటీసు

1962-63 సంవత్సరాలకు గవర్నమెంటు ప్రెస్, మద్రాసు టెక్స్టుబుక్ ప్రింటింగ్ మెషీన్లకు లిథోగ్రాఫిక్ సరఫరాకు పెండరు పిలవబడుచున్నది.

60 యమ్మల టెక్స్టుబుక్ ప్రింటింగ్ కలర్ లిథోగ్రాఫిక్ సరఫరాకు తేది 15-1-63 మ॥ 3 గంటలవరకు దిగువసంతకపుదారునివేత సీల్డు పెండర్లు కోరబడుచున్నవి. లిథో స్పెసిఫికేషన్ ఫారాల పూర్తివివరాలకు తేది 1962 డిసెంబరు 19, పార్టు-III, పార్టు పేంట్ జార్జి గెజెట్‌ను చూడండి. తేది దిగువసంతకపుదారునికి వ్రాయండి.

సి. డి. జానకిరామన్,
కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ & ప్రింటింగ్,
15-12-62 — మద్రాసు-1.







"పునర్నవ" అమ్మకం

కేంద్ర ఆరోగ్యశాఖ పకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 19: నేత్రవ్యాధులను "పునర్నవ" ఒక ఔషధంగా నిర్మించబడలేదని తెల్పుతూ కేంద్ర ఆరోగ్యశాఖ ఒక ప్రకటన చేసింది.

అందులో ఇంకా ఇలా ఉంది: "నేత్రవ్యాధులను ప్రత్యేక ఔషధంగా ఢిల్లీలోని ఆయుర్వేద పరిశోధనా సంస్థలో అమ్ముతున్నట్లు రెలుస్తున్న "పునర్నవ"ను గూర్చి వారాలుగా నివారిస్తున్నాము. ప్రకటన పరిశోధన సంస్థ లేని భారాన్ని దాటిపోయి నట్లయితే, ఆయుర్వేద పరిశోధన సంస్థ (ఢిల్లీ) కు ఎటువంటి సంబంధం, ఆ మందుతో ప్రమేయానికి ఎట్టి సంబంధంలేదు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor: S Sambhu Prasad Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703.